


The Andhra Legislative Assembly

Monday, the 30th January 1956.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri Rokkam Lakshminarasimham Dora) in the Chair.

I. ANNOUNCEMENT RE-MARTYSS' DAY

Mr. Speaker:—

I have to announce that the House will observe two minutes silence at 11 A. M. on Monday, the 30th January 1956 in memory of those who gave their lives in the struggle for India's freedom.

The House stood up in silence for two minutes.

II. QUESTIONS AND ANSWERS

Starred Questions.

Accommodation to the District Board High School, Rapur.

206—

* 64 Q.—Sri S. Vemayya:—

Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether there is adequate accommodation to the Board High School, Rapur, Nellore district; and

(b) if not, the action taken by the Government in the matter?

The Hon. Dr. B. Gopala Reddi:—

(a) The accommodation provided is adequate on the whole.

(b) The school buildings are in need of certain urgent repairs. The High School Committee, Rapur and the Highways Department have been instructed to attend to these repairs quickly.

Sri S. Vemayya:—

రిపేర్సు ఎంతకాలమునకు పూర్తి అవుతుందని ప్రభుత్వం భావిస్తుంది?

The Hon. Dr. B. Gopala Reddi:—

ప్రారంభించిన 30 దినముల లోపల.

30th January 1956.

Sri G. Yellamanda Reddi:—

అధ్యక్షా! ఈ హైస్కూలు కమిటీవారు చేసిన వాగ్దానం చెల్లించినట్లయితే ప్లానింగు క్రింద తక్కిన సగము ఇచ్చి సక్రమమైన బిల్డింగ్సు కట్టించడానికి ప్రభుత్వం ప్రయత్నించ కూడదా?

The Hon. Dr. B. Gopala Reddi:—

District Board School కు కూడా ఇస్తారనే మాదిరిగా ఏమైనా ఉంటే ఆలోచిస్తాం.

Sri V. Visweswara Rao:—

అధ్యక్షా! ఈ District Board School కు ప్లానింగు కమిషనునుంచి ఈమధ్యనే 10,000/- చొప్పున కొన్ని హైస్కూళ్లకు ఇవ్వడం జరుగుతూఉంది. వాటిని అన్నింటిని మార్చి 31 లోపున ఖర్చుపెట్టాలని జనవరి 15, 25 ఆ ప్రాంతాలలో ఆర్డర్లు ఇవ్వడం జరుగుతూవుంది. నెల 15 రోజులలో ఖర్చుపెట్టడం సాధ్యం కాదు కాబట్టి వాటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ హైస్కూళ్లకు మరమ్మతు చెయ్యడానికి ఏప్రియల్ వరకు టైము ఇప్పిస్తారా?

Mr. Speaker:—

It has to be addressed to the Minister for Planning.

The Hon. Sri K. Venkata Rao:—

మనరాష్ట్రం మొత్తంమీద 50 లక్షల రూపాయలు గత రెండు మూడు సంవత్సరాలకు లోకల్ డెవలెప్‌మెంటు వర్క్సుకు అని ఇచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రతిజిల్లాలోను దానిని ఖర్చుపెట్టుకోమని ఎన్నిమార్లు చెప్పినప్పటికీ వారు జిల్లాలలో ఉపేక్ష చేయడంవల్ల చాలా పనులు మిగిలిపోతున్నవి. మళ్లీ గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారిదగ్గరకు వెళ్లి నవంబరు నెలలో 12½ లక్షలు తీసుకు వచ్చాము. రెండవ పంచవర్ష ప్రణాళికకు లోకల్ డెవలెప్‌మెంటు ప్రోగ్రాములు ఇంతవరకు నిర్ణయము జరుగలేదు. కనుక ఈ సొమ్మంతా మార్చి నెలాఖరులోగా ఖర్చు పెట్టకపోతే గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఇచ్చే భాగము కనుక ఇది మనకు మళ్లీ నిలువఉండదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో Local Development Programme క్రింద మళ్లీ డబ్బు కనుక వచ్చినట్లైతే further గా వినియోగించుకోడానికి వీలుఅవుతుంది. ఈ డబ్బు ఈ మార్చి నెలాఖరులోగా ఖర్చుపెట్టితీరవలసినదే లేకపోతే మన రాష్ట్రానికి నష్టంవస్తుంది.

Sri Vavilala Gopalakrishnayya:—

ఆ ట్రాపిక్ వచ్చింది కనుక అది ఇపుడు తెలుసుకోవడం అవసరం. ప్రెపరేషన్ బర్నింగు ఇస్యూ తేల్చుకోడం అవసరం కనుక supplementary వేస్తాను.

30th January 1956.

Mr. Speaker:—

Please put a separate question.

Sri Vavilala Gopalakrishnayya:—

Separate question అంటే ఆ point వచ్చింది కాబట్టి వేశాను. లేకపోతే వేసేవాడిని కాను.

Mr. Speaker:—

Incidentally the Minister mentioned it for your information but it is not the questions before me.

Sri Vavilala Gopalakrishnayya:—

అధ్యక్షా! ఆర్డరు ఇచ్చిన పర్కును ఫిబ్రవరికి పూర్తి చెయ్యమంటున్నారు ఇలాంటి సందర్భములో ప్రారంభించినవి వెనుకబడిపోతే ఇపుడు పెట్టినదంతా వృధా అవుతుంది. అసలు ఇలాంటివి మొత్తంగా ఆలోచించి ముందుముందు వచ్చేటందుకు ప్రయత్నం చెయ్యకపోతే అసలు నష్టంవచ్చే పరిస్థితి ఉంది. అది కాస్త ఆలోచిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—

ఈ పని పూర్తి చేసేదానికి ప్రతివాళ్ళకు ఇదివరకు ఇచ్చినట్లుగాక నలుగురు సూపర్‌వైజర్లను ఇంజనీరుగారికి పని చేసుకునేందుకు యీ మూడు నెలలు ఒక జీపు కూడ ఇవ్వడం జరుగుతున్నది. మనకు ఈ డబ్బు ఖర్చుపెట్టడములో ప్రత్యేకముగా అధికారము లేదు. కనుక అందరుకూడా ఈ మార్చి నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేసుకుంటే రాష్ట్రానికి చాలా లాభము కలుగుతుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—

I think the answer has satisfied all.

Sri P. Parthasarathi:—

అధ్యక్షా! మొదటి పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రణాళిక విషయాలు తెలియవు కనుక రెండవ పంచవర్ష ప్రణాళిక వచ్చేలోగా పనిఅంతా మందకొడిగా జరిగింది. అందువల్ల మార్చిలోగా అంతడబ్బు వినియోగించలేకపోయినారు. కనుక సెంట్రల్ గవర్నమెంటుకు మన ప్రభుత్వంవారు extension కోసం ఏమైనా అప్లికేషన్ పంపుతారా?

The Hon. Sri K. Venkata Rao:—

దానికి extension ఇవ్వమని గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు పదేపదే మనకు చెబుతున్నారు.

30th January 1956.

Sri P. Sreeramulu:—

ఈ District Board High Schools కు buildings కట్టించుకుని మాత్రమే ప్రభుత్వం insist చేస్తున్నారు. వేలు, లక్షలు పెట్టి బిల్డింగ్సు కట్టించి District Boards కు hand over చేస్తున్నారు. చేసిన తరువాత సంవత్సరాల తరబడి వరకు maintenance చెయ్యకపోగా వాన కురుస్తున్నప్పటికీ, దానిని repair చేసి white washing వగైరా పనులుకూడా చెయ్యకుండా ఉన్నారు. District Board High Schools బిల్డింగ్సు వగైరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదని District Boards అధికారులకు ప్రత్యేకంగా instructions ప్రభుత్వం ఇస్తుందా?

The Hon. Dr. B. Gopala Reddi:—

జిల్లాబోర్డుకు డబ్బులేకపోతే ఏం చెయ్యమంటారు?

Sri V. Visweswara Rao:—

అధ్యక్షా! ప్లానింగు మినిష్టరుగారు రెండవ పంచవర్ష ప్రణాళికలో వస్తాయో లేదో తెలియదు, ఈ లోపలే బిల్డింగ్ ని పూర్తి చెయ్యవలసిన అవసరం యెంత ఉన్నా మొదటి ప్లానులో యిచ్చిన మొత్తము అయిపోతుందని చెబుతున్నారు. హైస్కూల్సు బిల్డింగ్సు ప్రారంభించమని వారికి నోటీసు ఇవ్వటం జనవరి 15, 20 ఆ ప్రాంతాన జరిగింది. ఇకనుండి మార్చి 20 తేది లోపున పూర్తి చెయ్యాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ఉద్యోగస్థులను పెంచవచ్చుగాక, వారికి జీతాలు ఇవ్వవచ్చుగాక, inspect చెయ్యవచ్చుగాక, కాని High Schools కట్టడానికి model విషయములో cement గాని ఇనుము గాని కావాలంటే ఇబ్బందులు ఉన్నట్లు మంత్రిగారికి కూడా తెలుసు. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని వీటి అన్నింటిని Spread over works క్రింద treat చెయ్యవలెనని కోరుతున్నాను. ఆ విధముగా ఆలోచిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—

నేను ఆలోచించే విషయము లేదు. ఈ డబ్బు ఫలానా తారీకున ఖర్చు పెట్టకపోతే వారు ఇవ్వమని చెపుతున్నారు. లేకపోతే పోతుంది. రెండింటికి మధ్య తేడాలేదు. M. L. A. లు శ్రద్ధపట్టి సిమెంటు లేకపోతే సున్నంలో, ఇనుము లేకపోతే కర్రతో బిల్డింగులు కట్టించుకోడం ఉత్తమమని నేను తిరిగి సలహా చెబుతున్నాను.

30th January 1956.

Police camp in Chirichintala of Gudivada Taluk.

207—

* 228 Q.—Sri V. Visweswara Rao:—

Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a police camp was set up in Chirichintala village of Gudivada taluk this year and if so, why; and

(b) whether this camp is continued still and if so at whose expense and the number of constables stationed at the village?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) & (b):—Yes, Sir. An Armed Reserve Party consisting of one Head Constable and 10 Police Constables was stationed at Chirichintala in 1955 to maintain Law and Order in view of the tense situation between two rival parties of the village and it was subsequently withdrawn from 2-12-1955 as the situation improved. The expenditure is met by the Government.

Manchala (Mantralayam) Inam village in Adoni taluk.

208—

* 542 Q.—Sri C. V. Somayajulu:—

Will the Hon. the Minister for Revenue be pleased to state:—

(a) whether Manchala (Mantralayam) Inam village in Adoni taluk in Kurnool district has been declared an estate by virtue of Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948; and

(b) if not, at what stage the controversy between the inam ryots and the Inamdar Matadhipathi stands?

The Hon. Sri K. Chandramouli:—

(a) Manchala Village has been declared to be *not* an inam estate by the Miscellaneous Settlement Officer, Nellore under sections 9 of the Estates Abolition Act. It cannot therefore be taken over by the Government.

30th January 1956.

(b) The appeal preferred by the ryots of the village against the decision of the Miscellaneous Settlement Officer is still pending in the Estates Abolition Tribunal.

Mr. Speaker:—

Mr. Venkateswarlu, it is subsidice.

Sri Pillalamarri Venkateswarlu:—

ఇప్పుడు గవర్నమెంటు ఏమైనా అప్పీలు చేసే విషయం కొంత ఆలోచిస్తుందా?

The Hon. Sri K. Chandramouli:—

గవర్నమెంటు ఇందులోకి రావడానికి అసలు అవకాశమే లేదు.

Sri V. Visweswara Rao:—

ఇటువంటి Inam గ్రామాలను Miscellaneous Settlement officer గారు Inams కాదని నిరాకరించినపుడు రైతు విషయములో తెలుసుకోడానికి గవర్నమెంటే ఎందుకు అప్పీలు చేయకూడదు? రైతులనే appeal చేసుకోమంటే ఆ కోర్టు ఆ చట్టాలు వారికి తెలియడం లేదు. కాబట్టి ప్రభుత్వము ఎందుకు అప్పీల్సు చేయకూడదు.

The Hon. Sri K. Chandramouli:—

ప్రత్యేకమైన Tribunals ఏర్పాటు చేశారు. ఆ Tribunals కు appeal పెట్టుకోవచ్చు అంతేకాని గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు.

German Dr. Kuehnar (Expert in skin diseases)

209—

* 110 Q.—Sri S. Vemayya:—

Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether the State Government proposed to the Central Government to invite German Dr. Kuehnar (Expert in skin diseases) to conduct a demonstration of transplantation of fresh cells of young animals "as fresh cells therapy" treatment?

The Hon. Sri K. Venkata Rao:—

There is no such proposal.

30th January 1956.

Sri S. Vemayya:—

చర్మవ్యాధులకు ఈ డాక్టరుచేసే experiments చాలా జయప్రదంగా ఉన్నాయని పత్రికలవల్ల తెలుస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వమువారు కూడా అంటువ్యాధిగా ఉన్నటువంటి ఈ చర్మవ్యాధులను నివారించడానికి ఏదైనా ప్రతిపాదన తీసుకువచ్చి కేంద్రప్రభుత్వముతో సంప్రదించి, ఇటువంటివి నివారించడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—

చర్మానికి సంబంధించిన అంటువ్యాధులను కుదర్చడానికి ప్రభుత్వము ఇంకొక విధముగా ప్రయత్నము చేస్తున్నది. కుహనార్ గారు మద్రాసు Medical College లో ఉపన్యాసములు ఇచ్చి వాళ్లదేశం వెళ్ళిపోయారు. అందుచేత ఇండియాలో ఎక్కడాకూడా దీనిని గురించి ప్రస్తుతం ప్రతిపాదనలు లేవు.

Number of schools for the Blind and the Deaf in the State.

210—

* 65 Q.—Sri S. Vemayya:—

Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of schools for the Blind and the Deaf in the State; and

(b) the number of students studying in them?

The Hon. Dr. B. Gopala Reddi:—

(a) The number of schools for the Blind and Deaf in the State is 3.

(b) The total number of students studying in them is 117.

Sri S. Vemayya:—

పుట్టు అంధులకు ఉన్నటువంటి ఈ 3 పాఠశాలలు ఎక్కడెక్కడ ఉన్నాయి? గత సాలుసరికి ఈ 3 పాఠశాలలమీద ఎంతడబ్బు ఖర్చుపెట్టబడింది? ఏ విధంగా అది ఖర్చుపెట్టబడింది?

The Hon. Dr. B. Gopala Reddi:—

కాకినాడలో ఒకటి వున్నది. దానిని 1954 వ సం॥ములో ప్రారంభించారు. క్రైస్తవ మిషన్ వారు రెండు పాఠశాలలను ఇతరచోట్లను నిర్వహిస్తున్నారు.

30th January 1956.

Sri P. Venkatasubbayya:—

ఇటీవల కడప స్కూలులో డాక్టరు వీన్‌బర్గుగారు పరీక్ష చేసి ముగ్గురికి కండ్లు వస్తాయని 7 గురికి సుమారుగా వస్తాయని చెప్పారు. కండ్లు పోయినవారిని స్కూలుకు పంపకుండా వాళ్లకు చూపులు వచ్చే ప్రయత్నము ప్రభుత్వము చేస్తుందా?

The Hon. Dr. B. Gopala Reddi :—

ఆ విషయములో గౌరవసభ్యులకు ఎందుకు అనుమానం వచ్చిందో తెలియకుండా వున్నది.

Sri S. Vemayya:—

ఈ పాఠశాలలో గ్రుడ్డివాళ్లకు, మూగవాళ్లకు ఎంతవరకు విద్యాదానము చేయబడ్డది? ఆ విద్యాదానము పూర్తిఅయిన తరువాత వారలకు ప్రభుత్వము ఏమి సదుపాయాలు చూపిస్తున్నది?

The Hon. Dr. B. Gopala Reddi:—

జ్ఞాపకము ఉన్నంతవరకు కడపలో 6 వ class వరకు వున్నది. 7 వ class పెట్టాలని ఆలోచన ఉన్నది. ఇతర విషయము తెలియదు.

Sri V. Kurmayya:—

రెండుచింతల పాఠశాల చాలా కాలమునుంచి పనిచేస్తున్నది. దానికి ఇచ్చినటువంటి teaching grant తక్కువగా ఉన్నది. దానిని ఎక్కువచేస్తూ maintenance grant కూడా ఇవ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

The Hon. Dr. B. Gopala Reddi:—

అది చాలా విషయాలనుబట్టి ఆధారపడి ఉంటుంది. Granting Code revise చేసిన తరువాత మనకు డబ్బు ఉన్నప్పుడు అవన్నీ ఆలోచిస్తాము.

Sri Vavilala Gopalakrishnayya:—

అధ్యక్షా! ఈ schools లో తయారయినటువంటి విద్యార్థులను social service organisations లో పని చూపించినట్లయితే వాళ్లు ఎక్కువగా ఉపయోగపడతారు అని Kuppuswami Committee report recommend చేసింది. అది ఆలోచిస్తున్నారా?

The Hon. Dr. B. Gopala Reddi:—

ఇది ఒకటేకాదు. రిపోర్టంతా ఆలోచిస్తాము.

30th January 1956.

G. Parandhamaiah:—

ఈ Institutions లో blind, deaf కాకుండా dumb students ను కూడా చేర్చడానికి వీలవుతుందా?

The Hon. Dr. B. Gopala Reddi:—

చెవుడు, మూగ రెండూ కలిసే ఉంటాయి.

Sri Seshadri:—

వాళ్లకు ఏవైనా వృత్తివిద్యలు నేర్పుతున్నారా? ఎటువంటివి నేర్పుతున్నారు?

The Hon. Dr. B. Gopala Reddi:—

వృత్తివిద్యలు నేర్పుతున్నారు. చేతిపనివిద్యలు నేర్పుతున్నారో లేదో వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

Sheltered work shops for the Blind.

211—

* 418 Q.—Sri S. Vemayya:—

Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Union Government instructed the State Government to start sheltered work shops for the Blind; and

(b) if so, the action taken thereon?

The Hon. Dr. B. Gopala Reddi:—

(a) The answer is in the affirmative.

(b) In view of the slender finances of this Government, it is not found possible to establish a sheltered workshop for the Blind in this State.

Sri S. Vemayya:—

అటువంటి ప్రతిపాదన ఈ shops పెట్టడానికి ఎక్కడ వున్నది? అది నిర్మించి function లోకి రావడమునకు ఎంతకాలము పడుతుంది?

The Hon. Dr. B. Gopala Reddi:—

డబ్బులేదు కాబట్టి పెట్టడములేదు అని చెప్పాను. ఎక్కడ పెట్టడము అనేది ఇప్పుడు ఉత్పన్నము కాదు.

30th January 1956.

Sri Pragada Kotaiah:—

అసలు ఈ Sheltered Work Shops ను నిర్వహించడానికి ఎంతడబ్బు అవుతుంది? ఆ డబ్బును ఈ ప్రభుత్వము భరించలేదా?

The Hon. Dr. B. Gopala Reddi:—

Capital expenditure క్రింద 3 లక్షలు అవుతుందని అంచనా వేసినారు. Recurring expenditure కూడా వేరే ఉన్నది. ప్రస్తుతం అది భరాయించలేకుండా ఉన్నది.

Income from the Wharves of Vinateyam and Gowtami in the Amalapuram Division.

212—

* 344 Q.—Sri A. Venkataramaraju:—

Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the amount of income from the wharves of Vinateyam and Gowtami in the Amalapuram Division; and

(b) whether the Government are aware that these places are not suitable for passengers as they are not built with stone?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) Nil as there are no River Wharfs in the Amalapuram Division for the Gowtami and Vinateyam.

(b) Does not arise.

Special Officer and temporary Assistant Commissioner for Hindu Religious and Charitable Endowments.

216—

* 574 Q.—Sri Vavilala Gopalakrishnayya:—

Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the progress of the work done by Sri T. Niladri Rao, Special Officer and temporary Assistant Commissioner for the Hindu Religious and Charitable Endowments; and

30th January 1956.

(b) what are his functions and how far he has completed the work?

The Hon. Sri K. Chandramouli:—

(a) The progress of work done by the Special Officer upto 15-12-1955 is as follows:—

Five hundred and twenty seven complaints of mis-management of trust properties were received by the Special Officer upto the above date. Enquiries were started in 341 cases, out of which 128 cases were completed and 211 were part heard. He submitted final reports in 87 cases.

(b) The functions of the Special Officer are to enquire into the alleged widespread mismanagement of properties belonging to Hindu Religious & Charitable Trusts created for public purposes and in particular whether there has been wrongful enjoyment of trust properties (including cases of branch of trust, express or constructive) and to suggest the mathods by which the said properties can be recovered and properly administered.

Sri Vavilala Gopalakrishnayya:—

ఇప్పుడు కొన్ని reports వచ్చినాయి అన్నారు. వాటిమీద ఏమి ఆలోచించారు?

The Hon. Sri K. Chandramouli:—

ఆ reports లోని కొన్ని Government notify చేసి board క్రిందకు తీసుకొన్నారు. ఇంకను కొన్నింటి విషయము ఆలోచనలో ఉన్నది.

Sri P. Kothandaramayya:—

ఈ reports లోని West Godavari లో ఎన్ని ఉన్నాయి?

The Hon. Sri K. Chandramouli:—

ప్రత్యేకంగా ఇక్కడ కేసులు లేవు.

30th January 1956.

Sri Vavilala Gopalakrishnayya:—

అసలు ఆఫీసరును వేసేప్పుడు మొదట అనుకొన్నది వేరే trust కోసము endowment trust కోసం ఒకటి వేరే బిల్లు తీసుకొరావాలని, దానికి కావలసిన material సమకూర్చాలన్నారు. దీని సంగతి ఆలోచనలో ఉన్నదా?

The Hon. Sri K. Chandramouli:—

ఆఫీసర్లను వేసిన orders లో ఆ ఉద్దేశ్యం ఎక్కడా కనిపించలేదు.

Sri G. Rami Reddi:—

దీనిని ఆలోచించడానికి ప్రభుత్వమునకు ఎంత కాలం పడుతుంది?

The Hon. Sri K. Chandramouli:—

అన్ని కేసులుకూడా వరుసగా ఒక్కొక్క కేసు విచారించేసి వాటిని Local department వారు అందరూ కూడా ఆలోచించవలసి ఉన్నది. తరువాతగాని notify చేయడానికి వీలులేదు. అందువల్ల కొంతకాలము పడుతుంది.

Local Fund Dispensary of Sidhout town.

214—

* 274 Q.—Sri B. Rathnasabhapathi:—

Will the Hon. the Minister for planning and Industries be pleased to state—

(a) whether there is a proposal with the Government to take over the Local Fund Dispensary of Sidhout town from the district board; and

(b) increase the bed strength?

The Hon. Sri K. Venkata Rao:—

(a) There is no proposal at present to take over the Local Fund Dispensary at Sidhout by Government. It is proposed to provincialise all Local Fund Hospitals at Taluk Headquarters during the period of the Second Five Year Plan and the Local Fund Dispensary at Sidhout will take its chance along with other hospitals.

(b) This does not arise.

[30th January 1956

అటువంటి ప్రతిపాదన ప్రభుత్వమువద్ద ఏమీ లేదు. కాని రాష్ట్రి మొత్తము మీద మిగిలిపోయినటువంటి తాలూకా ప్రధాన పట్టణములలో ఉన్న లోకలు ఫండు ఆస్పత్రులన్నిటిని, ఇప్పుడు రెండవ పంచవర్ష ప్రణాళిక లోపుగా తీసుకోవాలనే నిర్ణయం వున్నది. అప్పుడు అందరితోపాటు సిద్ధవట్టం ఆస్పత్రిని గురించి ఆలోచించ బడుతుంది.

Sri P. VENKATASUBBAYYA:—

సిద్ధవట్టంలో ఉన్న ప్రజలకు Headquartears ఆస్పత్రి అందుబాటులో లేని కారణము చేత చాలా బాధపడుతున్నారు. కనుక సత్వరముగా సిద్ధవట్టం తాలూకా ఆస్పత్రిని గవర్నమెంటు ఆస్పత్రిగా చేస్తారా?

The Hon. Sri K. VENKATA RAO:—

వచ్చే సంవత్సరము 3, 4 ఆస్పత్రులను తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచనలో వున్నది. అప్పుడు దీన్ని గురించి కూడా ఆలోచిస్తాము. కాని సిద్ధవట్టంనకు ప్రత్యేకత లేదు. అంతకంటే ఇంకా పెద్ద ఆస్పత్రులు జిల్లా కేంద్రాలలో వున్నాయి. ఒక పర్యాయము విశాఖపట్టణము జిల్లాకు పోయి చూస్తే తెలుస్తుంది.

Sri S. KASI REDDI:—

అధ్యక్షా! ఇప్పుడు నెల్లూరు జిల్లాలో దర్శి, పొదిలి తాలూకాలలో Local fund dispensaries వున్నాయి. దర్శి తాలూకాలో పోయిన సంవత్సరము నాలుగు నెలలు డాక్టరు లేరు. ఆ turn మరల పొదిలి తాలూకాకు వచ్చింది. దర్శినుంచి డాక్టరుగారు నిత్యమూ వస్తూవుంటారు. ఇటీవల డాక్టరుగారి దగ్గరకు వెళ్ళితే, ఆస్పత్రిలో మందు గాని గాజ్ గాని లేదు. సంగతి అంతా అధ్వాన్నంగా వున్నదని చెప్పారు. మా వూరి నుంచి ఒకసారి ఒకతను కొట్లాటలో దెబ్బలు తగిలి వస్తే అతనికి మందులు ఇవ్వడానికి డాక్టరుగారు లేరు.

Mr. SPEAKER:—

you are making a speech.

Sri S. KASI REDDI:—

తరువాత అక్కడనుంచి నెల్లూరుకు పోవాలంటే అది అక్కడికి 110 మైళ్ళ దూరంలో వుంది. అందువల్ల వెనుకబడిన ప్రాంతాలలో L. F. dispensaries ను త్వరగా ప్రభుత్వము తీసుకోడానికి ఆలోచిస్తుందా?

The Hon. Sri K. VENKATA RAO.—

దర్శి పొదిలి తాలూకాలలో వున్నవి చాలా వెనుకబడిన Hospitals అనేది అందరికీ తెలిసిందే. ఈ 38 తో పాటు అవికూడా తీసుకోవలసిన అవసరం యున్నది. కానీ ప్రస్తుతం ఈ L. F. dispensaries లలో దూది లేకపోయినా tincture iodine లేకపోయినా అదంతా చూసుకోవలసింది జిల్లాబోర్డువారే. వాటిని తీసుకునేదాకా

ప్రభుత్వము దానికి పెట్టుబడి పెట్టి ఖర్చుపెట్టేది యేమీ లేదు. ఏమైనా లోపాలుంటే జిల్లాబోర్డు Special Officer దృష్టికి తీసుకొని వస్తే [illegible]

Sri G. NAGESWARA RAO:—

ఇంతవరకు ప్రభుత్వమువారు తీసుకొన్న hospitals కు [illegible] జిల్లాబోర్డు వారికి యిచ్చిన grants కంటే అధికంగా ఏమైనా ఖర్చు [illegible]

The Hon. Sri K. VENKATA RAO:—

డబ్బు ఎక్కువ ఖర్చుపెట్టడం అంటే [illegible] దగ్గరయున్న రాజోలు hospital [illegible] క్రింద వున్నప్పటికీ ఇప్పుడు గవర్నమెంటు క్రింద యున్నప్పటికీ [illegible] చూసేవుంటారు.

The Guntur Power and Light Lmited Concern.

215—

* 360 Q.—SRI VAVILALA GOPALAKRISHNAYYA : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether the Government propose to take over the Guntur Power and Light Limited concern; and

(b) if so, when?

The Hon. Sri G. LATCHANNA:—

(a) Yes.

(b) 1—5—1956.

(a) అవును.

(b) 1-5-56 నుంచి తీసుకొనబడుతుంది.

Sri S. RANGANATHA MUDALIAR.—

When will the Government be pleased to take over the Chittoor Electricity Corporation?

Mr. SPEAKER:—

So many other Corporations cannot come in, Mr. Mudaliar. We are only concerned with Guntur. The Hon. Minister has prepared answer only for Guntur.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—

వాళ్ళకు నోటీసు పంపించారా ?

30th January 1956]

The Hon. Sri G. LATCHANNA:—

పంపింగాము కంట్రాక్టు 1-5-56 నుంచి తీసుకొంటామని చెప్పడం జరిగింది.

Sri S. RANGNATHA MUDALIAR:—

The Hon. Minister may have the information.

Mr. SPEAKER:—

If he is ready with the answer, I have no objection.

The Hon. Sri G. LATCHANNA:—

విద్యుత్తు సంస్థ 1957–58 లో తీసుకుంటాము.

Sri B. APPA RAO:—

రాష్ట్రములోని విద్యుచ్ఛక్తి సంస్థల నన్నింటిని తీసుకొంటామని ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు. అది ఆలోచిస్తారా ? ఏయే సెంటర్స్‌లో ఎక్కడెక్కడ ఏవేవి తీసుకొంటున్నారో సెలవిస్తారా ?

Mr. SPEAKER:—That may be a different question.

Boys and Girls in the National Cadet Corps.

216—

* 76 Q.— SRI S. VEMAYYA : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of boys and girls separately in the National Cadet Corps in the State; and

(b) the amount spent on them separately for the year ending 1954 ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

(a) The number of boys and girls in the National Cadet Corps i. e.,

Boys	Girls.
2,144	210

(b) The amount spent during 1954-55 is :-

Boys	Girls.
Rs. 1,70,319-1-0	4,112-4-0

Sri S. VEMAYYA.—

ఈ National Cadet Corps లో ఉన్నటువంటి [illegible] అందులో ఉండడానికి ఏదైనా కాలపరిమితి ఉన్నదా ? ఈ కాలపరిమితి [illegible], వారి విద్య పూర్తి అయిన తరువాత వాళ్ళకు ఉద్యోగాలలో, [illegible] ఏదైనా preference ఉంటుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI.—

ఆ స్కూలులోగాని, ఆ కాలేజీలోగాని, వాళ్ళు ఉన్నంత కాలము ఉండవచ్చును. తరువాత ఉద్యోగాల విషయములో [illegible] ఉంటే గనుక, ఒక standing instruction Public Service Commission వారికి ఇచ్చినారు. Other things being equal experience in National Cadet Corps may be a qualification అన్న instruction ఇచ్చినాము. కాబట్టి, ఈ Andhra Public Service Commission కూడ దీన్ని అనుసరిస్తున్నారని అనుకొంటున్నాను.

Sri S. VEMAYYA:—

వీరికి బట్టలు, boots మొదలైనవి ఇస్తున్నట్లు తెలుస్తున్నది. Medical aid కూడ ఏదైనా వీరికి ఇవ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

వాళ్ళకు ఇప్పుడు medical aid ఏమీ ఇవ్వడం లేదు. Refreshment and washing allowances మాత్రమే ఇపుడు ఈ Cadets కు ఇస్తున్నారు. [illegible] boots, dress కోసం ఏదో కొంత ఇస్తున్నారు. అంటే India Government వారు ఏమి ఇవ్వమంటున్నారో అది ఇస్తున్నారు.

Sri N. SRINIVASA RAO:—

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన సంఖ్యలో మగవారి సంఖ్య [illegible] ఎక్కువగా ఉన్నది. కనుక next time తీసుకోవడంలో, ఆడవాళ్ళను ఎక్కువగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

Colleges లోను, High Schools లోను, students లో మగవారే ఎక్కువ మంది ఉన్నారు. తరువాత గుంటూరులో దీన్ని కొంత ఆలస్యంగా ప్రారంభించారు. వచ్చే సంవత్సరం సంఖ్య ఇంకా ఎక్కువ చేయడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. కాబట్టి వాళ్ళయొక్క సంఖ్య ఎంత దామాషాలో (ప్రతిపత్తి) ఉంటుందో, ఆ విధంగానే దీంట్లో కూడ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

Sri M. NAGI REDDI:—

ఈ Cadet Corps లో చేరినటువంటి వారికి ఏమైన అర్హతలు పెట్టారా ? ఎందుకనగా చేరుతామన్న వాళ్ళను కొంతమందిని నిరాకరించినట్లు తెలుస్తున్నది.

30th January 1956

The Hon. Dr. B GOPALA REDDI:—

ఒకొక్క స్కూలులో కొంతమందిని మాత్రమే తీసుకొంటున్నారు. ఎక్కువ మందిని తీసుకోడానికి అర్హత వసతి లేదు. కాబట్టి కొన్ని కొన్ని divisions మాత్రమే ఉంటున్నాయి. తరువాత, దానికి తగినట్లుగా, వాళ్ళయొక్క ఆరోగ్యము, measurements చూచుకొని, దానికి లాయకైనవారిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు.

Sri V. VISWESWARA RAO:—

అధ్యక్షా, ఈ National Cadet Corps లో తీసుకొనేటటువంటి వారికి వాళ్ళయొక్క ఆరోగ్యము, measurements చూస్తామని అంటున్నారు. ఈ సందర్భంలో వాళ్ళ తల్లి తండ్రులయొక్క రాజకీయాలు కూడ దృష్టిలో పెట్టుకొని తీసుకొంటున్నారా, లేక రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రత్యేకించి వారి ఆరోగ్యాన్నే దృష్టిలో పెట్టుకొని తీసుకొంటున్నారా ?

The Hon. Dr B. GOPALA REDDI.—

నాకు తెలియదు. గౌరవ సభ్యునియొక్క ఉద్దేశ మేమి ? అవి కూడ లెక్కకు తీసుకొమ్మనా, వద్దనా ?

Mr. SPEAKAR:—

Irrespective of their political disposition.

Sri K. VIJAYA BHASKARA REDDI:—

అధ్యక్షా, దీనిలో ఏదో కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే అవకాశము ఇచ్చేదాని కంటె, ప్రతి విద్యార్థికి అవకాశము లభించేటందుకు ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

అందరిని తీసుకోవాలంటే, చాలా ద్రవ్య మవుతుంది. కాని ఎంతవరకు చేయడానికి వీలవుతుందో అంతవరకు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఈ విషయములో మన రాష్ట్రము ఇతర రాష్ట్రములకంటె వెనకబడి ఉన్నది. గనుక, మనము ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టి తర్ఫీదు ఇవ్వలేకుండా పోతున్నాము. కాని ఈ సంవత్సరం దాదాపు మూడు లక్షల రూపాయలు sanction చేసినారు. అందుచేత ఈ సంవత్సరం ఆఖరు అయ్యే టప్పటికి ఇంకా ఎక్కువ divisions రావడానికి ఆస్కారం ఉన్నది.

Sri P. SUNDARAYYA:—

National Cadet Corps లో అందరు చేరడానికి తగిన సదుపాయములు చేయనంత కాలము ఇది additional qualifications గా తీసుకోవాలని Service Commission కు చేసిన ప్రభుత్వ సూచనను తాత్కాలికంగా రద్దు చేస్తారా ? ఎందుకంటె, కొంతమందిని మాత్రము చేర్చుకొంటూ మిగిలిన వాళ్ళకు అవకాశము లేకుండా చేసి, వారికి ఆ additional qualification లేకుండా చేయడం అన్యాయము కాబట్టి అంద

రికి సదుపాయాలు కలుగజేసే వరకు ఈ సూచనను అమలు జరుపకుండా చేసేటట్లు ప్రభుత్వము ఏమైనా చర్య తీసుకోంటుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

ఈ qualification బట్టే ఎవరుగాని Public Service Commision పరీక్షలో ఉత్తీర్ణులైనారని అనుకోవడం లేదు. అటువంటి వారికి ఏమైనా ప్రత్యేక మార్కులు ఒక మార్కు ఇస్తారేమో తెలియదు. దీనివల్ల ప్రత్యేకంగా ఎవరికి disadvantage ఏమి లేదు. దీనివల్ల ప్రత్యేకంగా advantage కూడ లేదనుకొంటాను. కాని ఈ qualification వల్ల ఎవరైన పైకి వచ్చారని గాని లేక ఇది లేనందువల్ల ఎవరైనా క్రిందికి పోయినారనే భావము వుంటే, తప్పకుండా దాన్ని గురించి ఆలోచిస్తాము.

Sri P. SUNDARAYYA:—

ఒక్క మార్కు కావచ్చు, అర్ధ మార్కు కావచ్చు. ఇది additional qualification అన్న తరువాత, ఒక్క మార్కు ఇస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. అందుచేత అందరికి ఈ సదుపాయాలు కలుగజేయు వరకు, ఇది additional qualification గా తీసుకోవలెననేది తాత్కాలికంగా అమలులో పెట్టకూడదని Andhra Public Service Commission కు ఏమైనా సూచన చేస్తుందా ప్రభుత్వము ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోండి అని చెప్పి ఉత్సాహపరచవలసిన దానికి బదులుగా, అందరు చేరవద్దు అని నిరుత్సాహ పరచడం న్యాయం కాదు. అయినా ఈ విషయం గురించి Public Service Commission వాళ్ళతో మాట్లాడి దీనివల్ల ఎవరైనా ప్రత్యేకంగా పైకి వచ్చారా, ఎవరికైనా ఇది లేనందువల్ల disadvantage గా ఉన్నదా అనేది ఆలోచించి, అవసరమైతే చర్య తీసుకోంటాము.

Sri D. KONDAYYA CHOUDARI:—

ఈ National Cadet Corps రాష్ట్రంలో ప్రతి High School లోనూ వుండేటట్లు చూస్తారా ? ఇందులోనికి తీసుకునే వాళ్ళను దేశభక్తి ప్రభృతులుగా వుండే వారిని తీసుకుంటున్నారా, లేక విదేశభక్తిప్రభృతులుగా వుండేవాళ్ళను తీసుకుంటున్నారా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

రాష్ట్రములో అన్ని స్కూళ్ళలోనూ పెట్టాలనే ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. కాని, యిది కొన్ని లక్షలఖర్చుతో జరగవలసియున్నది. అందువల్ల కొంత ఆలస్యముగా కూడా జరుగుతున్నది. ఇంతవరకు తీసుకున్నవాళ్ళు దేశభక్తిప్రభృతులనే అనుకోవలసి వుంటుంది.

30th January 1956]

Sri P. NARASIMHAPPA RAO:—

ఈ N. C. C పెట్టిన Schools లోనూ, Colleges లోనూ, తుపాకులు వగైరాలు పెట్టటానికి ప్రతిచోట రెండుమూడు గదులు ప్రత్యేకముగా కట్టించవలసిన అవసరము వుంటుంది. కనుక దీనికి ప్రభుత్వము ఏదైనా గ్రాంటు యిస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

ఆ ! ఇస్తుంది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—

ముందు కొంతమందిని తీసుకొని, తరువాత కొద్దిరోజులు డ్రిల్లు వగైరాలు నేర్పి ట్రైనింగు యిచ్చిన తరువాత, కొంతమంది పేర్లు తీసివేశామని నోటిఫై చేయడమయింది. దీనికి కారణమేమి?

ఇది గాక U. C. C. లో చేరిన వారికి ప్రభుత్వము dress సప్లై చేస్తున్నారు. కాని N. C. C లో చేరిన వారికి సప్లయి చేయడము లేదు. వారికి వారే స్వంతముగా సప్లయి చేసుకోవలసి వస్తున్నది. అట్లా కాకుండా అందరికి dress సప్లయి చేసేటట్లు చూస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI:—

చేరినవారిలో కొంతమంది చేరిన రెండు మూడు రోజులు జరిగేటప్పటికి సొమ్మసిల్లి పోతూ వుంటారు. అందువల్ల వారికి మందులు వగైరాలు యిప్పించి, వాళ్ళ యిళ్ళకు పంపి వేయడము జరుగుతున్నది. ఈ విషయములో Government of India వారి వద్దనుంచి instructions కూడ వున్నవి. వారికి యేమేమి సప్లై చేయాలో అది అంతా All India policy కూడ జరుగుతున్నది. వాటి విషయములో Government of India వారి instructions ను బట్టి జరుపుతూవుంటారు. అంతేకాని, వేరేమి లేదు. వచ్చేవారములో Advisory Council meeting కూడ జరగబోతున్నది. అందులో యీవిషయాలు అన్నీ వస్తాయి. అవి అప్పుడు విచారించబడుతాయి.

Gadanki—Ammapalle Project in Puttur tvluk, Chttoor district.

217—

* 362 Q.—SRI R. B. RAMAKRISHNARAJU : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether a project known as Gadanki-Ammapalle Project, Puttur taluk in Chittoor district was investigated and proposed to be taken up in 1953;

(b) whether the necessary machinery was taken to the work spot for starting the work;

(c) whether the said machinery was subsequently removed and diverted to some other place and if so why; and

(d) at what stage the said proposal is and whether the project is proposed to be taken up this year ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a) The preliminary investigation has since been completed and proposals have yet to be formulated by the local officers.

(b) The answer is in the negative.

(c) Does not arise.

(d) For the first part of the question attention is invited to the answer to clause (a) above. As regards the second part it is too early to say as the question of execution of the scheme will arise only after it is sanctioned.

Supply of Uniforms to village police in the State.

218—

* 627 Q.—Sri P. GUNNAYYA: Will the Hon. the Minister for Revenue be pleased to state whether the Government have taken any steps to supply uniforms to village police in the State?

The Hon. Sri K. CHANDRAMOULI:—

The answer is in the negative.

Sri P. GUNNAYYA:—

అధ్యక్షా, బ్రిటీషువారి హయాములో పిలువబడే యీ విలేజి తలయార్లను యిప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత, వాటికి విలేజి పోలీసులని పేరు పెట్టారు. ఈ పని చూచేవారు చాలామంది హరిజనులుగానే వుంటూ వున్నారు. వీరిగా వారు చాలా బీదవారు. నూటికి 99 మంది వున్నారు. ప్రభుత్వానికి డబ్బులేదని అంటున్నప్పుడు యీ పని పోలీసువారికే అప్పజెప్పకూడదా, ఈ విషయంలో ప్రభుత్వం యొక్క అభిప్రాయమేమిటి?

ఇదిగాక యీ తలయార్లకు చలికాలములో కప్పుకోటానికైనా గుడ్డలు లేక బాధలు పడుతున్నారు. చలికాలములోనైనా కప్పుకోటానికి కనీసము ఒక్కొక్కరికి రెండేసి జతల బట్టలు అయినా యివ్వకూడదా అని అధ్యక్షులవారి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రభుత్వం ఆప్రకారంగా చేస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI:—

ప్రస్తుతము అటువంటి ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు.

[30th January 1956

Sri SHEIK MOULA SAHAB:—

అధ్యక్షా, ప్రభుత్వానికి వచ్చే land revenue అంతటికినీ యీ Village Officers తలయార్లు వగైరాలు, ప్రభుత్వానికి మూల పురుషులని ప్రభుత్వం గుర్తించినప్పటికినీ, వారికిచ్చే స్వల్పజీతాల ననుసరించి వారికి కనీసము గుడ్డల సౌకర్యాలయినా కలుగచేయిస్తారా?

Mr. SPEAKER:—

ప్రశ్న వేసేటప్పుడు భోగట్టా యివ్వటానికి ఉద్దేశిస్తూ ప్రశ్న వేయకుండా మంత్రి గారి వద్ద నుంచి భోగట్టా సేకరించటానికే ప్రశ్న వేయాలి.

The Hon Sri K. CHANDRAMOULI:—

Village తలయార్లందరికి యిటువంటి uniform అనవసరము.

Sri T. JIYYAR DASS.—

ఈ గౌరవ ప్రదమైన వుద్యోగము ముఖ్యంగా హరిజనులే తరతరాలుగా చేస్తున్నారు. ఈ ఉద్యోగము యింకొకవర్గానికి తరలించ గూడదా?

The Hon. Sri K. CHANDRAMOULI.—

ప్రస్తుతము అటువంటి ఆలోచన ప్రభుత్వానికి యేమీ లేదండి.

Sri PILLAMARRI VENKATESWARULU:—

Uniforms అనవసరమని అన్నారు, సరే. Uniforms ఇవ్వక పోయిననూ కనీసము రెండుజతలు గుడ్డలు అయినా యిప్పిస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI·—

Uniforms యివ్వడమంటే, గుడ్డలు యివ్వడమే. అంతకన్న అందులో వేరు అర్థమేమీ లేదు. ప్రస్తుతము అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదని మనవి చేశాను.

Salaries of the Village Police in the State.

219 —

* 628Q.—Sri P GUNNAYYA: Will the Hon. the Minister for Revenue be pleased to state whether the Government propose to increase the salaries of the Village Police in the State?

The Hon. Sri .K CHANDRAMOULI:—

There is no proposal to increase the salaries of the Village Police (Talayaris) in the ryotwari areas. The Government are, however considering a proposal to increase the salaries of the

30th January 1956]

village officers and village servants in the Estate villages taken over by the Government to the level of those paid to the village officers and village servants in the ryotwari areas.

Sri M. NAGI REDDI:—

జీతాలు పెంచమంటే, డబ్బులేదని ప్రభుత్వము ఎప్పుడు చెప్పేకారణమే చెప్తున్నారు. N. G. Os.కు యిచ్చే జీతాలకంటే వారికి ఎక్కువగా యేమి యివ్వడములేదు. చాలా తక్కువగానే యిస్తున్నారు గనుక, కనీసము N. G. Os కు ప్రభుత్వము యిచ్చే కనీసపు విద్య, వైద్య సౌకర్యాలయినా, యీ Village Officials పిల్లలకు యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri K. CHANDRAMOULI:—

రైతువారి ఏరియాలో పనిచేసేవారికి, Estate గ్రామాలలో పనిచేసే వారికి మధ్య చాలా భేదములు వున్నవి. ఆ భేదములు సరిచేయబోతున్నామని చెబుతున్నాను. అది సరిజేసిన తరువాత, యీ విషయము ఆలోచిస్తామని అంటున్నాను.

జీతాలు ఎక్కువ చేయమని వారు ప్రశ్న వేశారు. ఇందుకు జవాబుగా రైతువారి యేరియాలోని వారికిన్ని, Estate Villages లో పనిచేసే వారికిన్ని ఒకే level లో జీతాలు లేవు. అవి ఒకే level లోనికి తీసుకొని రావాలని ఆలోచిస్తున్నాము. ఆపని పూర్తిఅయిన తరువాత, యీ విషయమును గురించి ఆలోచిస్తాము.

Sri PILLAMARRI VENKATESWARLU—

వీరి నందరినీ ఒకే level లోకి ఎప్పుడు తీసికొని వస్తారండి?

The Hon. Sri K. CAHNDRAMOULI:—

సాధ్యమైనంత త్వరలో వీరినందరినీ ఒకే level లోకి తీసికొని గావాలని, యిది వరకు నుంచే కొంత ప్రయత్నము జరుగుతున్నది. ఇందులో కొన్ని గ్రామాలు re-group చేయడములో కొంచెము ఆలస్యము అవుతున్నది. అంతేకాని ప్రభుత్వము ఏ విధంగానూ ఆలస్యము లేకుండా చేయాలనే తలంచుచున్నది.

Sri PILLALAMARRI VENKATESWARLU:—

రేపురాబోయే బడ్జెటులోనైనా వీరికి provision ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI:—

దాన్ని గురించి విచారణ జరుగుచున్నది. కొన్ని reports కూడా call for చేశాము. అవిరాగానే, చర్యతీసుకుంటాము.

[30th January 1956

Sri. P. SREERAMULU;—

రైతువారీ వుద్యోగస్థులకున్నూ, ఎస్టేటు గ్రామాలలో పనిచేసే వుద్యోగస్థులకున్నూ గల తేడాలు తీరిన తరువాతనైనా, వీరికి జీతాలు పెంచడానికి ప్రభుత్వం తలపెట్టుతుందా?

The Hon. Sri K. CHANDRAMOULI;—

ఇప్పుడు అటువంటి ఆలోచన యేమీలేదు. ముందు ఒక విషయము కానివ్వండి. తరువాత యింకోదానికి పోవచ్చును.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU:—

Group system తయారు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అయితే పన్నులు ఎక్కువైన తరువాత యీ group system తయారు చేస్తున్నారా?, లేకపోతే యింతకు పూర్వము వున్న శిస్తులను బట్టే యీ group system తయారు చేస్తున్నారో సెలవిస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI:—

Group system తయారు చేసేది శిస్తులనుబట్టికాదు. పరిపాలనా సౌలభ్యం కొరకు కొన్ని చిన్న చిన్న గ్రామాలను గ్రూపుచేసి, పెద్ద గ్రామాలుగాచేసి పరిపాలన సాగించటానికి గ్రూపులుగా తయారు చేస్తున్నాము.

Sri G. YELLAMANDA REDDI:—

అధ్యక్షా, ఈgroup system తయారు అయిన తరువాత revised జీతాలు యిస్తామని అంటున్నారు. ఇప్పుడు Survey and Settlement త్వరగా పూర్తికాదు అనిఅంటే అది పూర్తికావటానికిసుమారు 10, 15 సంవత్సరాలు దాక పట్టేటట్లు ఉంది గనుక అందాకా వీళ్లు నిరీక్షిస్తూ కూర్చోనకుండా, కనీసము యిప్పుడు పనిచేస్తున్నవారికి అయినా revised scales ఎందుకు పెట్టగూడదు? దీనికి ప్రభుత్వమువారు ఏమి చెబుతారు?

The Hon. Sri K. CHANDRAMOULI:—

ఎల్లమందా రెడ్డిగారు అనేది ఊహ. అది నిరాధారమైనదికూడా. 1960 సంవత్సరములోనే యీ Survey and Settlement పూర్తికావాలని నిర్ణయించబడ్డది. కాబట్టి ఆతరువాత యీ విషయము take up చేయబడుతుంది.

Under ground drainage in Mandapet Village of East Godavari District.

220—

324 Q.—Sri T.LAKSHMINARAYANA REDDI:— Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

30th January 1956]

[a] whether there is any proposal to construct underground drainage in Mandapeta village, East Godavari district and

[b] if so, the cost of the scheme?

The Hon. Sri K. VENKATA RAO:

[a] There is proposal to sanction a pilot drainage scheme for the Mandapeta Panchayat under the Community Projects programme. The plans and estimates are under scrutiny. Subject to availability of funds the scheme will be taken up.

[b] The approximate cost of the scheme is about Rs. 1,17,000/- and is likely to increase when the plans and estimates are finalised.

(ఎ) మండపేట గ్రామములో Pilot Drainage Scheme తయారు చేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. దాన్ని గురించిన అంచనాలు అన్నీ పరిశీలనలో వున్నవి. ప్రభుత్వానికి ఎప్పుడైతే డబ్బు సిద్ధముగా వుంటుందో, అప్పుడు యీ పని ప్రారంభించటానికి సిద్ధముగా వుంటుంది.

(బి) 1,17,000 రూపాయలు దానికోసం ఖర్చు అవుతుంది కాని, యీ మొత్తము అంచనాల యొక్క revision లో యింకా హెచ్చుగా తగలటానికి ఆస్కారము వున్నది.

Sri P. NAARSI MHAPPA RAO.—

ఇప్పుడు మండపేట పంచాయతీబోర్డుకు drainage పెట్టుతాము అంటున్నారు. రాష్ట్రములో వున్న అన్నీ పంచాయతీ బోర్డులలోను నేటికి కూడ drainage schemes లేనేలేవు. నిజానికి యివి కొన్నికొన్ని మునిసిపాలిటీలలోనే లేవు. అటువంటప్పుడు యీ స్కీము ముందుగా మండపేటలో పెట్టటానికి కారణము యేమిటి? మిగిలిన పంచాయతీ బోర్డులలో లేవు కాబట్టి, యిక్కడ పెట్టాలనే కారణమా?

The Hon. Sri K. VENKATA RAO:—

ఇంతకుముందు మన డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు చెప్పినట్లు, మండపేట సంగతి నరసింహా అప్పారావుగారికి ఎక్కువగా తెలియదు. ఆ మండపేట గ్రామం చాలా ప్రసిద్ధికెక్కింది.

రెండవ విషయమేమిటంటే, రాష్ట్రమంతటనూ వున్న అన్ని పంచాయతీ గ్రామాల కంటె మండపేటలో వున్న శరీరాలకు వుండే జబ్బులు, చాలా ప్రసిద్ధమైనవి. అక్కడ వుండే బోదకాళ్లు యింకా యితర వ్యవహారాలు మండపేటలో వుండే మాదిరిగా రాష్ట్ర

ములో ఎక్కడనూ లేవు. అందువల్ల అక్కడ యీ drainage schemes చాలా అవసరము అని ప్రభుత్వము భావిస్తున్నది.

Representation from Merchants Associations in Bapatla taluk

221—

* 280 Q.— SRI PRAGADA KOTAIAH : Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :-

(a) whether the Government are in receipt of representation from Merchants Associations in Bapatla taluk, Guntur district requesting the Government to appoint an enquiry committee to go into the question of affording relief to small traders from the levy of sales tax, and levying single point sales tax on certain commodities like sugar, cement, iron and rice etc., and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) Yes.

(b) The Government have constituted a Sales Tax Enquiry comittee to enquire into the various problems relating to the levy of sales tax and the administration of the Sales Tax Acts. They have also set up an Advisory Commitee to advise Government on the administration of the sales tax, the Madras Entertainments Tax and other Commercial Taxes.

Sri PRAGADA KOTAIAH:—

అధ్యక్షా ! ప్రత్యేకముగా ఈ ప్రశ్నలో సూచించిన నాలుగైదు రకాల వస్తువులపైన అయినా single point sales tax విధించే విషయం పరిశీలన చెయ్యవలెనని కమిటీని ప్రభుత్వం కోరిందా ?

The Hon. Sri D. SANJIVAYYA:—

కమిటీ ఇది ఒక్కటే కాకుండా అనేక విషయాలు పరిశీలిస్తుండవలెనని కోరినాము. వారి సిఫార్సులు వచ్చిన తరువాత మేము చర్య తీసుకుంటాము.

Mr. SPEAKER :—

The matter is under enquiry, why further probe into it. It is under reference to the commitee, and all this is contained in the reference.

Sri PRAGADA KOTAIAH:—

స్పెసిఫిక్‌గా ఈ విషయం గురించి కమిటీని అడిగిందా ?

The Hon. Sri D. SANJIVAYYA:—

ఒకటి కాదు ఇంకా అనేక విషయాలు ఉన్నాయి. అందులో ఇదికూడా ఉంది.

Sri N. C. SESHADRI.—

ఇపుడు ఈ కమిటీని ఏర్పాటు చేసినారు అన్నారు. మన రాష్ట్రములో ఉన్న వర్తకుల వద్ద కఫీయత్తులు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలలో ఏ విధముగా work-out అగుతున్నదో చూసి proposals consider చేస్తారా ?

Mr. SPEAKER:—

It is a matter for the committee to consider.

The Hon. Sri D. SANJIVAYYA:—

మన రాష్ట్రములో ఉండేవారినే విచారణ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలనుంచి సమాచారము తెప్పించుకుంటామంటే దానికి ఏమీ అభ్యంతరము లేదు.

Sri S. K. V. KRISHNAVATARAM:—

Sales Tax enquiry సందర్భములో ప్రశ్నలకు జవాబు పంపడానికి time extend చెయ్యవలసినదని Chamber of Commerce వారు representations చేసి ఉన్నారు. దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. D. SANJIVAYYA:—

వచ్చినవేమో నాకు తెలియదు. నాకు మాత్రము రాలేదు.

Sri S. NARAYANAPPA:—

Sales Tax Committee వారు పెద్దవర్తకుల అభిప్రాయాలను మాత్రము తీసుకొంటున్నారు. పెద్దపెద్ద వర్తకుల వద్దనుంచి కాక leakages ఏ విధముగా జరుగుతున్నవో అనుభవజ్ఞుల వద్దనుంచి ఇతరుల వద్దనుంచి సమాచారం తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? అట్టి అవకాశం కమిటీ వారికి ఇస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—

ఆంధ్రలో కొన్ని పట్టణాలకు వెళుతూ ఉన్నారు. మీరు Time fix చేసుకొని వెళితే నాకు అభ్యంతరము లేదు. మీరు మాట్లాడితే వారు వద్దనరు.

Mr. SPEAKER:—

We are entering in an entirely different subject regarding the conduct of the enquiry committee.

Establishment of an Industrial Estate.

222—

* 325 Q.—Sri P. GOPALAKRISHNA REDDI and

Sri A. SATYANARAYANA MOORTHY :—

Will the Hon. the Minister for Planning and Industries be pleased to state —

(a) whether the Government are contemplating to establish an Industrial Estate on the pattern of the Industrial Estate in Britain; and

(b) if so, where it will be located ?

The Hon. Sri K. VENKATA RAO:—

(a) : Yes, Sir.

(b) : It is proposed to locate them at Visakhapatnam and Vijayawada.

(ఎ) ఔనండి.

(బి) విశాఖపట్నం, విజయవాడలలో వీటిని స్థాపించే ప్రయత్నం చేస్తున్నాము.

Harjan hostels in Srikakulam district.

223—

* 202 Q.— SRI K. PUNNAIAH ;

Will the Hon. the Minister for Electricity and Social welfare be pleased to state—

(a) the number of Harijan hostels proposed to be established in the current year in Srikakulam district; and

(b) the number actually established ?

(a) Number of Harijan hostels proposed to be established in 1955—56.

The Hon. Sri G. LATCHANNA:—

Government	—	2
Subsidised	—	8

(b) Number of Harijan Hostels actually established.

Government	—	2
Subsidised	—	5

(a) ప్రభుత్వ వసతి గృహాలు రెండు. ప్రభుత్వ సహాయముతో నడపబడుతున్నవి- 4.
Private వసతి గృహాలు 8.

(b) ప్రభుత్వ వసతి గృహాలు (2)
ప్రైవేటు వసతి గృహాలు (5)

Sri P. GUNNAYYA:—

తగినన్ని హాస్టల్సు ఎందుకు పెట్టలేదు.

The Hon. Sri G. LATCHANNA:—

ఏ ప్రాంతాలలోను తగినవారు ముందుకు వచ్చి హాస్టల్సు కట్టించడానికి పూనుకోన లేదు. కాబట్టి మిగతా మూడు హాస్టల్సుకు ఇంతవరకు అవకాశం కలగలేదు.

Mr. SPEAKER:—

గున్నయ్యగారూ, మీ క్వశ్చను కూడా అన్సరు చేశాను. మరి అడగనక్కరలేదు.

We had quite a lengthy discussion about it if I remember right.

Sri V. KURMAYYA:—

ఇంతవరకు private management లోవున్న హాస్టల్సు mis-manage అయినాయని చెప్పుతూ ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో గవర్నమెంటు హాస్టల్సు స్థాపించకుండా ప్రైవేటు వ్యక్తులు రాలేదంటున్నారు. దీనికి జవాబు ఏమిటో.

The Hon. Sri D. SANJIVAYYA: —

ప్రైవేటు వ్యక్తులు హాస్టలు పెట్టడానికి ముందుకు రాలేదు కాబట్టి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Sri V. KURMAYYA:—

నా ప్రశ్నకు జవాబు రానేలేదు. privite management లో mis-management ఉన్నదని ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఇప్పుడు గవర్నమెంటు నిర్వహించకుండా Private వ్యక్తులు రావడం లేదంటున్నారు. దీనికి కారణం ఏమిటి?

The Hon. Sri G. LATCHANNA:—

గవర్నమెంటు హాస్టల్సు స్థాపిస్తారు అన్నమాట గౌరవ సభ్యులు ఊహించి వుంటారు. అలా ఎప్పుడూ గవర్నమెంటు అనలేదు. శ్రీకాకుళం జిల్లాలో గవర్నమెంటు హాస్టల్సు స్థాపిస్తాం అని అనడంలేదు. అక్కడ హాస్టల్సు లేవు కాబట్టి ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది. కాని ఖర్చు ఎక్కువగా వుంది. హాస్టల్సు లేనివి ఎనిమిది తాలూకాలు ఉన్నవి. కాబట్టి ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు హాస్టలు పెడతాము అంటే ప్రభుత్వం-

subsidy ఇస్తుంది అని చెబుతున్నాము. అయిదింటిలో జరిగింది ఇంకా మూడింటి గురించి కలక్టరు గారు ప్రయత్నం చేస్తున్నారు.

Sri K. PUNNAYYA:—

స్థానికాధికారులు ఫలానా ఫలానా వారిని అర్జీస్తే హాస్టలు ఏర్పాటు చేయటానికి అవకాశం ఉంటుందని చెప్పినాకూడా ఆ తాలూకాల M. L. A లను గాని ఇతర ముఖ్యులనుగాని కలుసుకోనుటలేదు. ఆ విషయం state welfare committee లో కూడా తెలియజేయడమైనది. కాని అట్టి చర్యలేమి స్థానికాధికారులు తీసికొనలేదు. కాబట్టి ఇప్పుడైనా మంత్రివర్యులు ఏమైనా ఆలోచిస్తారా? ఒకవేళ ఆ విధముగా చేయలేనప్పుడు ప్రభుత్వ అజమాయిషీ క్రిందనే ఒక హాస్టలు ఆ మూడు ప్రాంతాలకు సంబంధించి ఎందుకు స్థాపించకూడదు?

The Hon. Sri G. LATCHANNA:—

స్థానిక M. L. A. లను కలుసుకోమని ప్రభుత్వము తాఖీదు ఇచ్చింది. కలుసుకుంటూ ఉన్నామని సమాధానము వచ్చింది. ఒకవేళ అలాంటిది జరగనపుడు గౌరవ సభ్యులు శ్రద్ధ తీసుకొని ప్రభుత్వానికి తెలిపితే తగిన చర్య తీసుకొంటుంది ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు హాస్టల్సు ఏర్పాటు చెయ్యడానికి సావకాశము లేకనే Private Hostels ఏర్పాటు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

First aid Medicines to Education Institution Institutons.

224—

* 337 Q.—Sri S. VEMAYYA: Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government are supplying First-aid Medicines to the Educational institutions in the State, and

(b) if so, what they are?

The Hon. Sri K. VENKATA RAO:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

ఎ) లేదండి.

బి) ఉద్భవించదండి.

Sri S. VEMAYYA:—

ఈ పాఠశాలలలోనే first-aid సదుపాయాలు కనీసం దూది, టించ్చరు వ్యాగ్రాలు ఇస్తే పిల్లలు ఎక్కడైనా పడినా టించ్చరు వేసుకోనేదానికి ఉపయోగ పడు

తుంది. ఆసుపత్రులు దూరం కాబట్టి ఈ First-Aid సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. K. VENKATA RAO:—

ఎవరైతే స్కూలును పరిపాలిస్తున్నారో జిల్లాబోర్డులు గాని Private Management లుగాని 0–4–0 గాని 0–8–0 గాని పెట్టి మూతకట్టించి అమోదిస్తే బాగుంటుంది. దానికోసము ప్రభుత్వ చర్య అవసరంలేదు.

Harijan Hostel in Bobbili Taluk.

225—

* 671 Q.—Sri P. GUNNAYYA: Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether it is a fact that the Government have sanctioned Harijan hostel in Bobbili taluk in September; and

(b) if so, why the hostel has not been opened so far?

The Hon. Sri G. LATCHANNA:—

(a) The answer is in the affirmative.

(b) The Hostel has not yet been opened for want of suitable persons coming forward to open and run it.

ఎవరైనా తగినవారు ముందుకువచ్చి ప్రయత్నం చేస్తే తొందరగానే దానిని recognise చెయ్యడం జరుగుతుంది.

Sri P. GUNNAYYA:—

బొబ్బిలిలో హాస్టలు కోసము రామస్వామినాయుడుగారు, సీతారామస్వామిగారు కొంతమంది పెద్దలు ఇల్లు చూపించి హాస్టలు పెడదాం అని district welfare officer ను పిలిపించితే రెండుమూడు దఫాలు ఇల్లు లేదని ప్రభుత్వానికి తెలియచేసినట్లు తెలుస్తున్నది. ఇపుడు ఇల్లు ఇస్తాము, 50 మంది పిల్లలను ఇస్తాము. రేపు హాస్టలు start చేస్తే సిద్ధముగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

The Hon. Sri G. LATCHANNA:—

ఎవరి మేనేజిమెంటు క్రింద హాస్టల్సు స్టార్టు అయినది సభ్యులు ఇస్తే తగిన చర్య తీసికొనమని instructions పంపించుతాము

Sri N. K. LINGAM:—

అధ్యక్షా! హైస్కూలు ఉండే తాలూకాలో హాస్టల్సు లేని ప్రాంతాలలో

ప్రభుత్వం pravite management కు అవకాశం ఇస్తాము అన్నారు. అన్ని ప్రాంతాలకు కూడా ప్రైవేటువారు హాస్టల్సు పెడితే డబ్బు మంజూరు చేస్తుందా ప్రభుత్వం.

The Hon. Sri LATCHANNA:—

హాస్టల్సు లేని తాలూకాలు ఎన్ని వున్నాయో పరిశీలన చేసి 15 వున్నవని తెలుసుకొన్నాము. హాస్టల్సు లేని తాలూకాలు లేకుండా ప్రయత్నము చేస్తాము.

Veterinary Assistant Surgeons in Animal Husbandry Department.

306—

* 195 Q.—Sri M. RAJARAM: Will the Hon. the Chief Minister be pleased to state:

[a] the number of Veterinary Assistant Surgeons in Animal Husbandry Department in the State;

[b] the number of Veterinary and Livestock Inspectors;

[c] the number of stockmen;

[d] the number of Harijans out of them; and

[e] scale of pay for each category?

The Hon. Dr. B. GOPALA REDDI:—

The particulars are furnished below.

[a] 245

[b] 80

[c] 10

[d] Veterinary Assistant Surgeons: NIL.
Veterinary & Livestock Inspectors:- 2
Stock-men:- NIL.

[e] VETERINARY ASSISTNAT SURGEONS:-
Rs. 120-5-200-10-250.

[B. V. Scs., are started at Rs. 140/-in the scale]
VETERINARY & LIVESTOCK INSPECTORS.
Rs. 60-3-120

Sri M. SATYANARAYANA RAJU:—

Basic pay లో B. Scs., కు G. O. V. Cs కు, తేడా వున్నది. B. Sc., లేనపుడు G. O. V. C. pass అయినవారున్నారు. B. Sc., pass అయిన వారికి

[30th January 1956

higher scales లో start చేస్తున్నారు. మీరు lower scales లో వున్నారు. వారిని గురించి ఏదయినా consider చేస్తారా?

The Hon. Dr. B. GOPALA REDDI:—

మీరడిగిన ప్రశ్న నాకు తెలియడం లేదు. మీరేదయినా వ్రాసి పంపిస్తే తెలియ జేస్తాను.

Sub-Court at Kavali.

307—

* Q.—Sri B. RAMAKRISHNA REDDY: Will the Hon. the Deputy Chief minister be pleased to state:

[a] whether there is any proposal to abolish the Sub-Court at Kavali: and

(b) if so, why?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

[a] No, Sir.

(b) Does not arise.

ఇవి temporary courts. యిన్ని నెలలపాటుగాను కావలెనని పెట్టినప్పుడుంటాయి. ఆ time అయిపోయిన తరువాత దానంతటదే అయిపోతుంది. Unless we extend it there could not be a court. కాబట్టి తీసివేయడం అనేది arise కాదు. It is only opened for a limited period. Therefore I said: 'there is no proposal to abolish it before the expiry of the time.'

Sri G. YELLAMANDA REDDI:—

అధ్యక్షా, ఇప్పుడు temporary court అని చెబుతున్నారు. 3 నెలల నుంచి 3 వేలు 5 వేలు మధ్య వున్నటువంటి కేసులన్నీ కూడా దీనికి పోవాలని small cause క్రింద treat చేయాలని orders వచ్చినాయి, అలాంటప్పుడు పంపితే 5 వేలను మించి పంపితే మంచిది. లేకుంటే అసలు చాలించు కోవడం మంచిది. ఇవన్నీ ప్రభుత్వం consider చేస్తుందా?

The Hon. Sri N. SANJIVA REDDI:—

Court abolish చేస్తారా అంటే యిప్పుడు court abolish చేయడం లేదని చెప్పాను retain చేస్తారా అన్నది examine చేసినప్పుడు ఎంత పనిఉంది

number of cases ఎన్ని, వాటన్నిటిని పరిశీలన చేసినతరువాత తగిన పనివున్నపుడు abolish చేయడమా retain చేయడమా అనేది. examine చేయబడుతుంది.

SRI. D KONDAIAH CHOWDARY :—

నా [illegible] ప్రశ్న. తాత్కాలికమైన Court అయినప్పటికీ రెండు Divisions కు పనికివస్తుంది కాబట్టి దీనిని శాశ్వతంగా కావలిలోనే ఉంచేందుకు ప్రయత్నం ఏర్పాటు చేస్తారా?

The Hon SRI N. SANJEEVA REDDI :—

శాశ్వతంగా Court ఏర్పాటు చేయడానికి అక్కడున్న statistics ను బట్టి number of cases ను బట్టి వుంటుంది. అక్కడ poor taluks లో value of the lands తక్కువగా వుంటుంది. కాబట్టి cases Sub-Court కు పోవలసిన cases ఎక్కువ వుండకపోవచ్చు. ఈ కారణాలన్నీ పరిశీలన చేసి High Court ను consult చేసి పర్యాలోచిస్తుంటాం.

Auction of grazing lands in taken over Estates.

308 —

* 368—C Q.— SRI G. YELLAMANDA REDDY :—

Will the Hon. the Minister for Revenue be pleased to state :—

(a) Whether the Government ordered for auction of grazing lands in Estates taken over particularly in Venkatagiri Estate, Nellore District, taken over eight years ago; and

(b) if so, the reasons for the same?

The Hon. SRI K. CHANDRAMOULI :—

The Government have ordered that the kancha system which was in vogue prior to the taking over of some of the estates in Nellore District, should be replaced by permit system, as in Government forests, with effect from 1—7—54. However, the full particulars of the case are not available with the Government. A report is being called for from the Board of Revenue and the matter will be examined in detail after the receipt of the report.

SRI S. KASI REDDY :—

అధ్యక్షా, యిప్పుడు ప్రభుత్వ Forest Department కొంత పుల్లరీ వసూలు చేస్తుంది. గ్రామాలలో ఖుల్లా కంచెలు అని పెట్టారు. ఏ 50,60 రూపాయలకో

ప్రాడి వందలకొద్ది వసూలు చేస్తున్నారు. అందువల్ల information వచ్చి action తీసుకునేలోపల యివన్నీ వసూలు చేయకుండా ప్రభుత్వం stay యిస్తుందా అని అడుగుతున్నాను.

The Hon. SRI K CHANDRAMOULI :—

ఇదివరకే ఒక Government Order పంపించాము. కంట్రోలు system యివ్వ కూడదు, permit system యివ్వవలసిందని. యిటువంటి cases వున్నాయని complaints వచ్చినాయి. వాటిక్రింద విచారణ జరుగుతున్నది.

SRI G. YELLAMANDA REDDI :—

అధ్యక్షా! మంత్రిగారు శెలవిచ్చినటువంటి సర్క్యులర్ యిచ్చిన దానికి విలువలేదు. కాని మన ప్రభుత్వంలో Revenue Board అధికారం క్రింద నెల్లూరుజిల్లా వెంకటగిరి Estate లో సుమారు 10 తాలూకాల్లో order చేసి ప్రభుత్వోద్యోగులు వేలంపాటవేసి రైతులదగ్గరనుంచి వసూలు చేస్తుందని యీవిషయం Revenue Board దృష్టికి తీసుకువచ్చినా ఏచర్యా తీసుకోలేదు. మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చినా కనీసం stay అయినా యివ్వలేదు. కాబట్టి వెంటనే యిది పరిశీలనచేసి యిలాంటి అసందర్భమైన చట్టాలపై తగుచర్య తీసుకుంటారా అని ప్రశ్నిస్తున్నాను.

The Hon. Dr. B GOPALA REDDI :—

ఉన్నదేమో మధ్యలో వేయడానికి వీలులేదు. సిగరేజి ఆవిషయంగురించి దీర్ఘంగా ఆలోచిస్తాం. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో ఇంతకుముందు కంట్రోలు system వుండింది. కడపజిల్లాలో యీ permit System వుండేది. రాయలసీమ తాలూకాలో యీ permit System కు వ్యతిరేకంగా ఆందోళన వుంది. అందువల్ల దాని term అయిపోయిన తరువాత దానినిగురించి ఏమి చేయాలో ఆలోచిస్తాం.

Sri B. SANKARAIAH :—

అది ఆలోచించేప్పుడు స్థానిక అవసరాలను గమనించకుండా యితరగ్రామాలకు పర్మిట్లు యిస్తున్నారు. త్వరలో యీయిబ్బందిని గురించి కూడ ఆలోచిస్తారా?

The Hon. Dr. B GOPALA REDDI:—

Special staff ను, Conservator ను sanction చేశాము. వారు తప్పకుండా ఆలోచిస్తారు.

SRI G. YELLAMANDA REDDI :—

ఈ మూడింటికి purpose కూడా అయిపోయింది. ఈ Acts వల్ల ప్రభుత్వానికి అధికారము ఇచ్చినామన్న మాట. Consolidated fund లోనుంచి తీసి ఒక్కొక్క శాఖకు ఖర్చుచెయ్యడానికి అనుమతిఇచ్చినాము. ఖర్చుకూడా అయిపోయింది, కనుక ఇక్కడ శాసనసభలో ఆమోదించవలసిఉంది. ఆచట్టము పర్మినెంటుగాఉంటుంది. Future date లో ఎవరైనా audit objection చేయవచ్చును. చట్టమే లేనప్పుడు దానిక్రింద పెట్టినఖర్చు సరిఅయినదిగా పరిగణించడానికి వీలులేదు అనేకారణముచేత ఈమూడు చట్టాలను తిరిగి చట్టములుగా చేసుకునేదానికి ప్రయత్నం చేస్తున్నాము.

Andhra Christian Marriages (validation) Act of 1954 — వివాహాలు చేయించడానికి సర్టిఫికేటు ఇవ్వడానికి Rev. Priest కు అధికారము ఉన్నదని ఈ చట్టముక్రింద చెప్పబడింది. ఆ అధికారాన్ని revoke చేసినట్లు తెలియకుండా Rev. John C. Receny గారు genuine గా mistake చేశారు. అది నిజముగా బుద్ధిపూర్వకముగా చేసినదికాదు. ఎన్‌క్వయిరీలు చేసిన పిమ్మట అది bonafide mistake అని తెలిసినది. ఆయనజరిపిన వివాహాలను గుర్తించడానికి Act తీసుకురావడం జరిగింది. ఆమోదించకపోతే వివాహాలు illegal అవుతాయి.

Sri D. Sanjivayya] [30th January 1956

అలాంటివారి సంతానం illegitimate అని భావించడానికి అవకాశం ఉంటుందని ఈచట్టము చేయవలసి వచ్చింది.

The Andhra Cinemas (Regulation) Act 1955 :—

పాతఆక్టు సక్రమముగాలేదని గవర్నరుగారు భావించినందువల్ల ప్రెసిడెంటుగారు ఒక క్రొత్తశాసనం చేసినారు. censor చేసే అధికారం ఇండియాప్రభుత్వానికిచ్చి, లైసెన్సులుఇచ్చే అధికారం మనప్రభుత్వానికి ఉంచుకోవడం జరిగింది. cinema exhibitors కు ఉండిన కొన్నికష్టాలను తొలగించడంకూడా ఈ చట్టంయొక్క ఆశయాలలో ఒకటి. ఎన్నో చట్టాలక్రింద వారు చాలామంది ఉద్యోగస్థులను చూడవలసి వచ్చేది. హెల్తుడిపార్టుమెంటు, పంచాయితీబోర్డు, కలక్టరు, మొదలైనవారి వద్దకు వెళ్ళవలసివచ్చేది. ఇప్పుడు అకష్టాలు లేకుండా కలక్టరుగారివద్దకువెళ్ళి లైసెన్సు తెచ్చుకోవచ్చును. పక్కన ఆఫీసర్లను కలక్టర్ గారే సంప్రతించడానికి అవకాశము కలుగజేయబడింది.

The Societies Registration (Andhra Amendment) Act, 1954. ఈ చట్టంరీత్యా మన Inspector-general of Registration, Registrar of Joint Stock Companies గా పనిచేస్తారు. మనరాష్ట్రములో ఆయన, ఆయన క్రిందఉండే Assistant Registrar of Joint Stock Companies పని చేసేదానికి ఏర్పాటుచేయబడింది.

The Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Amendment Act), 1954. ఈ చట్టములోని Section 3 లో ఉండే provision ను హైకోర్టువారు ultravires అన్నారు. కాబట్టి ఒక ఆర్డినెన్సు చెయ్యవలసివచ్చింది. దానిని ఈనాడు మనము చట్టముగా చేస్తున్నాం.

The Madras Entertainments Tax (Andhra Amendment) Act, 1955 Show Tax అనేదానిని ఒకటి రెండు సంవత్సరాలు పొడిగిస్తు వచ్చినాము. ఈపన్నువిధింపుకు మద్రాసురాష్ట్రములో permanent గా చట్టము చేసుకున్నారు. అదేవుద్దేశముతో ఇక్కడకూడా ఒకబిల్లును తీసుకొనిరావడము జరిగింది.

తరువాత 4వ షెడ్యూలులోఉన్నవి తాత్కాలికముగా చేసిన చట్టాలు.

The Madras Tenants and Ryots Protection (Andhra Amendment) Act, 1954.

ఈ చట్టముయొక్క పొడిగింపును ఆమోదించకపోతే 27-5-56 కు అది expire అయిపోతుంది. దానిని 7 October 1957 వరకు పొడిగించాలి. అందువల్ల ఈచట్టముయొక్క life ను extend చేస్తున్నాము.

The Andhra Preservation of Private Forests Act, 1954.

మనరాష్ట్రంలోని అటవీసంపదను పెంపుచేయడానికి, అడవులను కాపాడడానికి ఈ చట్టం ఉద్దేశింపబడింది. దీనిగడువును 2-12-57 వరకు పెంచడమే ప్రభుత్వఉద్దేశం.

The Andhra Inam Tenants Protection Act, 1954.

Estates Abolition Act క్రింద కొన్ని ఇబ్బందులు వచ్చాయి. అందువల్ల ఈ చట్టాన్ని 2-12-57 వరకు పొడిగించాలని అనుకుంటున్నాము. ఇందుకుసంబంధించిన ఒకబిల్లు సెలక్టుకమిటీయందు ఉన్నది. అది 27-3-56 లోగా చట్టము కావడానికి అవకాశములేదు. అందుచేత 9-12-1957 వరకూ ఈ చట్టాన్ని పొడిగిస్తున్నాము.

అందువల్ల ఈ చట్టములనుకూడా మనము 27-3-56 లోగా చట్టములుగా మార్చుకోవలెను. అందుకొరకే ఈ బిల్లును తీసుకువచ్చాము. Administrative Departments ఈ చట్టములన్నిటిని consider చేసి అవసరమైతే amendments ఉంటే తీసుకొనిరావచ్చును. కాబట్టి సభ్యులు ఈబిల్లును ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :—

అధ్యక్షా! మంత్రిగారు అన్నీ సదుద్దేశముతో తీసుకువచ్చారనుకుంటున్నాను. ఈ బిల్లులజీవితము 15, 20 రోజులలో అంతముఅగుతూ ఉండగా ఇవన్నీ తీసుకువచ్చారు. చివరరోజున తీసుకొనివచ్చి తొందరలో చేతులుఎత్తించకుండా తీసుకువచ్చినందులకు సంతోషము. ఇప్పుడు వీటిని తిరిగి ఒకసంవత్సరము పొడిగించాము అనేది సమస్య కానేకాదు. ఇంకాకొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. అనేక సమస్యలమీద సవరణలు తీసుకొనిరాబడిఉన్నాయి. వాటన్నింటిని తెలుసుకోవలెను. అయిదారు సంవత్సరాలనుండి వాటిని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తూన్నాము. పూర్వము ప్యాసు అయినచట్టాలను అదేవిధంగా ఆమోదించమంటున్నారు. వానిని ఆమోదించడానికి వీలులేదు అని తెలియచేస్తున్నాను.

నేను Select Committee కి refer చేయాలని కోరుతూ యిచ్చిన సవరణకు కూడా. అదే కారణం అంతేగాని ఏదోవిధంగా time gain చేయాలనేవుద్దేశం కాదు. Cinema Regulation Act వున్నది. దానినిగురించి అనేక representations ప్రభుత్వానికికూడా వచ్చినాయి. వాటిని దృష్టిలోతీసుకోకుండా యీరోజున చట్టం తీసుకువస్తున్నారు. వెంటనే pass చేయకపోతే చాలాఆలస్యం అవుతుందని అంటున్నారు. మీరు యిచ్చినటువంటి సవరణలు Department కు పంపించి examine చేయించి ఎప్పుడో చట్టంతీసుకువస్తాం అని చెబుతున్నారు. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. మేము యిచ్చినటువంటి సవరణల substance అంతాకూడా Department ముందున్నది. వాటన్నిటినికూడా యీ bill లో తీసుకువచ్చినట్లయితే ఏవిధమైన చిక్కూవుండేదికాదు. ఇదివరకే ఆసవరణల ideas మీముందున్నప్పటికీ కూడా యీ bill తెచ్చాం time లేదు pass చేయండిఅన్నారు.

Sri Pillalamarri Venkateswarlu] [30th January 1956

సుమారు సంవత్సరంనుంచి, 10 నెలలనుంచి మనం సమావేశం అవుతున్నాం. Time కూడా వుంటునేవున్నది. ఏ సమావేశం లోనైనా సరే దీనినిగురించి చట్టంతీసుకు వచ్చి ఎందువల్ల చేయలేకపోయారని అడుగుతున్నాను. Appropriation Act అంటే ఎప్పుడు తెచ్చినా ఎవరికీ అభ్యంతరంలేదు. నేను ఒక technical point మీదకూడా దీనిని వ్యతిరేకించడంలేదు. ఈరోజున మనలను ఎదుర్కొంటున్న ప్రధానసమస్యలను పరిష్కారంచేయకుండా యీ విధంగా అట్టిపెట్టి time లేదని యీ amendments మా department కు పంపించినాం ముందుకుఏదో చట్టం తీసుకువస్తాం అని చెప్పడం మరొక సంవత్సరం ఆలస్యంచేయడంతప్ప మరేమీ కాదు. Cinema (Regulation) Act లో గాని Forest Act లో గాని అనేక సవరణలు చేయవలసి ఉంది. Defects ను యిదివరకు point out చేశాం. ఇది తిరిగి తీసుకువచ్చి మాచేత ముద్రవేయించుకోవడం జరుగుతుంది. గాని వీటన్నింటిని ఆలోచించి సవరణచట్టం తీసుకువస్తారాఅంటే అది తీసుకురావడంలేదు. తీసుకురాకుండా దీనిజీవం పొడిగించ డానికి మాముందు తీసుకువచ్చి పెడుతున్నారు. అందువల్ల అంగీకరించకుండావున్నాం, అని చెప్పాల్సిన అవసరం వున్నది. దీనిని కనీసం Select Committee కి పంపించా లంటే యీ bill లన్నీ పంపించమని కోరడంలేదు. ఇప్పటికయినాసరే వీలయితే యీ Cinema (Regulation) Act ను drop చేసి దానివిషయం తరువాత ఆలో చించుకుందాం. February 25 తేదిన సమావేశంఅయినపుడు అన్నివిషయాలు చూచి సవరణబిల్లు తెచ్చినట్లయితే అభిప్రాయభేదాలుండవలసిన విషయాలు ఎక్కువవుండవు. దానిని సాధ్యమైనంతవరకు ఏకగ్రీవంగా ఆమోదించవచ్చు. కాబట్టి దానిని 25-2-56 వరకు వాయిదావేయడానికి ఎందుకంగీకరించకూడదు? ప్రభుత్వం ఒప్పుకొంటే షెడ్యూలులోంచి ఒకటి తగ్గించడానికి వీలున్నది. Cinema (Regulation) Act తగ్గించి మిగిలిన వాటికి చిన్నచిన్న సవరణలు చేసుకోవచ్చు. దానినిమాత్రం చేయమని ముఖ్యమంత్రికి తెలియజేస్తున్నాము. ఆదేవిధంగా సంజీవయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్నిబిల్లులకు సవరణలుయిచ్చాను. ఇంకా సవరణలు యివ్వవలసినవి వున్నాయి. మంత్రిగారు తొందరచేసినకొద్ది తొందరగా pass చేయాలనే ఆందోళన, ఆత్రుత తప్ప మరేమీవుండదు. అందువల్ల Andhra Cinema (Regulation) Act ను దీంట్లోనుంచి వదలివేయండని కోరుతున్నాను. అందుకనే దీనిని Select Committee కి పంపించ మని సవరణలుయిచ్చాను. దీనిని అంగీకరిస్తే మిగిలిన ఉపన్యాసాన్ని చేయవలసిన అవసరంవుండదు. February 25 తేదీన కూర్చుంటాంఅని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 25 వ తేదీన కూర్చుంటాంఅంటే యిదివదిలేస్తాం. ఇది ఎంతో time తీసుకోదు. అరగంటలో pass చేయవచ్చు. ఇప్పుడు తీసుకుంటే pass కాదు. ఈ సవరణలన్నీ మీరు ఆలోచించాలి. అనేకసంవత్సరాలనుంచీ, ఆంధ్ర State వచ్చినప్పటినుంచి Cinema (Regulation) Act నుంచి వచ్చేకష్టాలన్నీ, ప్రభుత్వంవారిదృష్టికి తీసుకొనివచ్చాము. ఒకరు High Court లో writ వేశారు. Documentaries ప్రదర్శించకపోతే చర్య తీసుకోడానికి అధికారం వున్నదాలేదా అనేది సమస్యగా

వున్నది. ఇప్పుడుదీని కాలంపొడిగిస్తే యింకో సంవత్సరం నిద్రపోయి, వచ్చే 1957 లో మేల్కొని మళ్ళీ ఈ చట్టాన్ని పొడిగించడానికి బిల్లు తీసుకొనివస్తారని మాత్రం చెబుతున్నాను. ఈ Cinema (Regulation) Act ను వాయిదావేస్తే దానిమీద ఆలోచించడానికి వీలుంటుంది. అట్లా చేస్తారా, లేక "మాకు majority వుంది, మాయిష్టం వచ్చినట్లు చేస్తాం" అని అంటే సినిమాపరిశ్రమకుగాని మీకుగాని ఏవిధంగానూ న్యాయం జరగదని చెబుతున్నాను. అందువల్లనే Cinema (Regulation) Act ను వదలి వేయమని 25-వ తేదీన సమావేశమైనపుడు అది తీసుకువస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. అది కాకపోయినప్పుడు నేను యిచ్చిన సవరణలు pass చేయాల్సిన అవసరంవున్నది.

(At this stage, Temporary Chairman Sri S. Vemayya occupied the chair)

The Hon. Sri D. SANJIVAYYA:—

Budget Session అయినతరువాత ఒక amending Bill తెచ్చి ఆ sitting లోనే దానిని ఆమోదింపజేయవచ్చును.

Sri PILLALAMARRI VENKATESWARLU :—

ఆ sitting లోనే amending Bill తీసుకు వస్తాం అంటారా?

The Hon. Sri D· SANJIVAYYA :—

So far as I am concerned, I do not see any reason why we should not bring in an amending Bill immediately after the budget is passed, in the same session.

Sri PILLALAMARRI VENKATESWARLU :—

మీకు వ్యక్తిగతంగావున్న అభిప్రాయం చెప్పారు. మంత్రివర్గం తరఫున ప్రభుత్వం Budget సమావేశంలో Budget pass అయిన వెంటనే యీ చట్టాన్ని సవరిస్తామని హామీయిస్తే బాగుంటుంది.

The Hon. Sri D. SANJIVAYYA —

When once this Bill is passed, I would not be in charge of that Bill. That is my difficulty. That is why I am not able to give a firm promise.

Sri PILLALAMARRI VENKATESWARLU :—

ఐతే బాధ్యతగల మంత్రిగారు హామీయిస్తే, Budget session పూర్తి అవగానే ఈ Cinema (Regulation) Act కు సవరణ తీసుకొనివస్తాం అని చెబితే మాకు అభ్యంతరం లేదు.

30th January 1956

Sri PILLALMARI VENKATESWARALU. -

తాత్కాలికంగా వదలివేయవలెను అంటిని. ఎప్పుడో 1918 వ సంవత్సరంలో సంస్థాంతాలలో సినిమాలు లేనప్పుడు మద్రాసులో వుండే సినిమాలను [illegible] చేయబడిన Act ఇది అప్పటినుంచీ కొనసాగుతూ వుంది. దీని [illegible] pass చేయమని సభ్యులను ఒత్తిడి చేస్తున్నారు. [illegible] దాని మీద అభిప్రాయాలను సేకరించడానికి [illegible] దానిని వెంటనే pass చేయాలని చెప్పుచున్నారు. [illegible] అనవసరమనే విషయాన్ని మాత్రము [illegible] న్నాను. Budget సమావేశము ఐన తర్వాతగాని [illegible] అవకాశమున్నది. అలాంటప్పుడు దీనిని వెంటనే pass చేయాలని [illegible] గనుక, మేము వదలివేయమని మొండిపట్టు పట్టడం [illegible]. అందువల్ల ఇవన్నీ కూడా బాగా ఆలోచించి వీటిలోనుంచి [illegible] వాటిని drop చేసి వెంటనే బిల్లు తీసుకురావాలని ప్రభుత్వాన్ని [illegible] స్తున్నాను. [illegible] గా Forest Act కూడా దీనిలో వుంది. Forests [illegible] న్నాయి ఈ Act లో వున్న కొన్ని లోపాలవల్ల జమీందారులు forests మీద వుండే పెత్తనము అలాగే వుంది. మా నియోజక వర్గములో జమీందారులు [illegible] ప్రభుత్వము ఏదో reform తీసికొస్తుందని భయపడి forests [illegible] న్నారు. జమీందారులవల్ల పెద్ద పెద్ద భూస్వాములవల్ల ఈ [illegible] అంతా ఇంతేకాదు ఐనా ఇప్పుడు ఆ forests గురించి [illegible]. Forests Act ఆ విధంగావుంది. అదేవిధ్ధంగా [illegible] pass [illegible] న్నారు. ఈ రోజున మోటారు ప్రయాణీకుల దగ్గరనుంచి ఏడు [illegible] ఎక్కువ వసూలు చేయకూడదనివుంటే High Court ruling యిచ్చింది [illegible] 7 [illegible] ఎక్కువ వసూలు చేయడానికి motor operators కు యీ రోజున [illegible] న్నారు. ఇది వాండ్లు కొన్నిచోట్ల ఎక్కువ చేయవచ్చును. [illegible] నందిగామ—జగ్గయ్యపేట routes లో ఎక్కువ చేశారని మాత్రము [illegible] స్తున్నాను. ఈ శాఖ సంజీవరెడ్డిగారి క్రిందవున్నప్పుడు [illegible] ఎక్కువ చేయరని హామీ ఇచ్చారుకాని ఇప్పుడు ఎక్కువ చేయడం జరుగుతున్నది. అందువల్ల ఇవన్నీ కూడా అట్లాగే పాస్ చేయడమువల్ల ప్రజానీకం అనేక యిబ్బందులకు [illegible] కనుక ఈ చట్టాలను వేరువేరుగా తీసుకొచ్చి వుంటే చాల బాగుండేది. [illegible] గా pass కావలసినవి వుంటే వాటిని పాసు చేసేవాండ్లము. చిన్న చిన్న Acts [illegible] గా ఆలోచించడానికి వీలుండేది. ఇంకా ఏమైన సవరణలు చేయడానికి వీలుండేది. అలా కాకుండా ఒక్కుమ్మడిగా తీసికొచ్చి ఇవన్నీ మీరు pass చేయండి అంటే అదేమి బాగుండదు. 1919 వ సంవత్సరంలో ఈవిధంగా పాతచట్టాలను తిరిగి pass చేసినామన్న కళా వెంకటరావుగారు జ్ఞాపకం చేశారు. నిజమే. చేశాము ఆరోజు వుండిన పరిస్థితులు వేరు, ఈ నాడువుండే పరిస్థితులు వేరు. ఈనాడు హడావిడిగా చేసుకోవలసిన పరిస్థితులు ఏమివచ్చినాయి ? మనలను తొందర పెట్టేవాండ్లెవరు ? మనము ఇంతవరకుము౦దే మేలుకొని చేసివుంటే యీ చిక్కులు వుండేవికాదుకదా. ఇంత హడావిడిగా ఇవన్నీ చేయవలసిన అవసరము ఎవరికీ కూడా ఏర్పడేదికాదని మాత్రము తెలియజేస్తున్నాను. అందువల్ల ఇంతవరకూ

30th January 1956

Sri PILLALAMARRI VENKATESWARALU :—

మేము దీని విషయం ఆలోచించలేదు. మేము చెప్పిన ఈ request కూడా కొంచెము consider చేయండి, సినిమా చట్టాన్ని మాత్రము drop చేయమని Select Committee కు refer చేయవలెనని కోరుతున్నాను. బిల్లు అంతా పోవాలని నా ఉద్దేశము కాదు. మిగిలిన చట్టాలను మాత్రమే ఏర్పరచాలని విజ్ఞప్తి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri G. YELLAMANDA REDDI —

అధ్యక్షా! ఈ బిల్లులన్ని కలిపి ఒకేసారి చర్చించడము మూలాన చాలా ఇబ్బందిగావుంది. ఒక్కొక్క బిల్లు తీసికొని చర్చించినట్లైతే చాల సౌకర్యంగా వుంటుంది. ఆ రకంగా చేయబడలేకపోయింది. అందులో ముఖ్యంగా private forests ను గురించి reservation ను గురించి తెచ్చిన శాసనం చాల లోపభూయిష్టంగావుంది. జమిందారుల క్రిందవుండే forests అన్ని సమగ్రంగా రక్షింపబడాలనే ఉద్దేశంతో ప్రభుత్వము యీ చట్టము ప్రవేశపెట్టినప్పటికీ కూడా ఆచరణలో మనకు వచ్చిన అనుభవము చూస్తే గాని ఈ forestsను ఏమాత్రముగూడా ప్రభుత్వము రక్షించలేకపోతుంది అనేదిమనకు బాగా అర్థమౌతుంది. జమీందారుల క్రిందవున్న అడవులు అదేరకంగా కుడివరం, మేలవరం హక్కు కలిగినటువంటి ఇనాందారుల క్రిందవున్న అడవులు ఇంకా private భూస్వాముల క్రింద వున్న అడవులు వీటన్నిటిని కూడా ప్రభుత్వము రక్షించాలి అనే వుద్దేశంతో యీ బిల్లు తీసుకురాబడినదని దీనిలో చెప్పబడింది. యీ జమిందారీల విషయం తీసుకొన్నప్పుడు జమిందారీలు రద్దయి 4-5 సంవత్సరములు అయినతరువాత కూడా జమీందార్లు తమకున్న అడవుల మీద పట్టు వదలలేకపోతే సరికదా కోర్టులలో writs వేయడం మూలంగా 4, 5 సంవత్సరాల వరకూ ప్రభుత్వానికి ఆ అడవుల మీద ఏలాంటి హక్కు లేకుండా జమీందారుల క్రిందనే వుండడము మూలముగా వీటినన్నిటిని జమీందారులు కొట్టి అమ్ముకొంటున్న సంగతి అందరకు తెలిసినదే. ఉదాహరణకు వెంకటగిరి జమీందారును తీసుకున్నట్లైతే పొదిలి తాలూకాలో వున్న forests ప్రభుత్వము వశపరచుకొనే లోపల Forests లో గొడ్డు మాత్రము మిగిల్చి చిన్న చెట్లతోసహా కొట్టి బొగ్గుకుగాను అమ్మినారు. అదేరకంగా ఉదయగిరి తాలూకాలో అనేక forests ఇప్పటికి కూడా చట్ట విరుద్ధముగా అమ్ముకోబడుతూ వున్నాయి. Forests లో వున్నటువంటి చెట్లను కొట్టుకోడానికి హక్కు లేకుండాచేసి దానిలో వున్నటువంటి forests produce తెచ్చుకోడానికిగాని లేకపోతే పశువులను మేపుకోడానికిగాని హక్కులు అన్నికూడా యీ జమీందారులకు అలాగే వుంటాయి అని చెప్పబడింది. అందువల్ల జమిందారి రద్దు అయిన తరువాత కూడా forests మీద జమీందారులకు యీలాంటి హక్కు మరల కల్పించడమువల్ల వారేదోరకంగా forests లో ప్రవేశించడానికి ఒక అవకాశము లభించి వున్న చెట్లనన్నిటిని కొట్టి అమ్మడానికి పూర్తి అవకాశం లభిస్తున్నది. Forests ను ప్రభుత్వము త్వరగా తీసుకొంటుందనే ఉద్దేశంతో వీటిని కూడా కొట్టుకొని అమ్ముకొనే ప్రయత్నంలో జమీందారులు ఉన్నారనే విషయాన్ని గమనించ వలెనని ప్రభుత్వం వారికి తెలియజేస్తున్నాను.

కలెక్టరు యొక్క పర్మిషన్ వున్నట్లయితే ఫారెస్టులో కొన్ని చెట్లు కొట్టుకోవ డానికి అధికారంయివ్వడం అనేది యీ బిల్లులోవుంది. అందువల్ల కలెక్టరుద్వారాగాని యెవరి

30th January 1956

Sri G. YELLAMANDA REDDI :—

ద్వారాగాని యీ జమీందార్లకుగానీ లేకపోతే [illegible] సంపన్నులకుండి యినాందార్లకుగాని ఫారెస్టులపై యెటువంటి అధికారం లేకుండా వాటిపైన ప్రభుత్వానికే సంపూర్ణమైన అధికారం కలిగి వుండాలని మనవి చేస్తున్నాను. అదికాకుండా ప్రభుత్వం వాటినన్నిటిని వశపరచుకోవటానికి యేర్పాట్లు చెయ్యాలి. బిల్లులోనున్నటువంటి క్లాజులన్నిటివల్ల ప్రభుత్వం ఫారెస్టును రక్షించాలనేటటువంటి ఆదర్శం యేమాత్రం కూడా నిర్వర్తించ బడటంలేదు. అది యీ బిల్లుద్వారా నిర్వర్తించబడటానికి యేమాత్రం అవకాశం లేదని నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా [illegible] వున్నట్లయితే ఫారెస్టులలో కొన్నిచోట్ల చెట్లు కొట్టుకొనటానికి అవకాశం [illegible] వుంటుంది. అటువంటి వీలు యీ బిల్లులో కల్పించబడింది. అందువల్ల యే జమీందారయినా, యే పెద్ద లాండుహోల్డరు అయినా సరే తనకున్న పెద్ద పలుకుబడితో యే కొద్దిగానో లేక ప్రభుత్వాన్నో influence చెయ్యకలిగినప్పుడు అసలు ఫారెస్టుగా వున్నటువంటి దానిని మార్చివేసి చెట్లనుకూడా కొట్టివేసి సాగుభూమిగా [illegible] అవకాశం యీ బిల్లువల్ల కల్పించ బడిందన్నమాట. అందువల్ల 100 ఎకరాలకు పైబడిన ఫారెస్టులు అన్నీ కూడా survey and settlement జరిగి ప్రభుత్వానికి [illegible] జమీందార్లకు వుండే అవకాశం యేమాత్రం లేకుండాచేసి ప్రభుత్వం ఫారెస్టుల యొక్క సంరక్షణను సంపూర్ణంగా తీసుకొన్నప్పుడే మనం కొంతవరకు అయినా forests ను రక్షించుకోవడానికి అవకాశం వుంటుంది. ఈ బిల్లుయొక్క objects and reasons లో మన ఆంధ్రరాష్ట్రంలో చాలా forests యినాందార్ల క్రింద కాని, లేకపోతే జమీందార్ల క్రిందగాని వున్నవని చెబుతున్నారు. అందువల్ల అలాంటి మార్పులుచేసి పూర్తిగా యీ జమీందార్లకు forestsతో యేమీ ప్రమేయం లేకుండా చేయగలిగితేనే మనం యీ ఫారెస్టులను రక్షించుకోడానికి, forests ను అభివృద్ధిచేసుకోవడానికి అవకాశం వుంటుంది. అదికాకుండా లేనప్పుడు జమీందార్లు మాత్రం మనం ఫారెస్టులను పూర్తిగా తీసుకునేటప్పటికే యీ ఫారెస్టులలోని చెట్లను పూర్తిగా కొట్టేసి మనకు యేరకంగా వుపయోగం లేకుండా చేయటానికి సంపూర్ణమైన అవకాశం వుందని తెలియజేస్తున్నాను.

వెంకటగిరి ఎస్టేటులోనూ, యింకా అనేక ప్రాంతాలలోను జరిగిన సంఘటనవల్ల ఈ విషయం రుజువు అయింది. ప్రభుత్వము యొక్క దృష్టికి అనేక సార్లు తీసుకు రాబడింది. కానీ ప్రభుత్వం వాటినిరక్షించడానికి అశక్తత వెల్లడించింది. జమీందారులు High Courtలో writ వేయడం, ఆ విషయమై High Court లో ఏమీ తేలకపోవడం ఇందుకు కారణం. అందువల్ల ప్రభుత్వం యీ బిల్లును సవరించి forest produce తెచ్చుకోవడానికి, కంచెలను వేలంపాట వేయడానికి, పశువులను మేపుకోడానికి పర్మిట్లు యిచ్చుకోవడానికి జమీందారులకు హక్కులేకుండా చేయవలసిన అవసరం చాలావుంది. అలాగ చేసినప్పుడే యీ బిల్లుయొక్క వుద్దేశం నెరవేరుతుంది. దానికిగాను మేము సుమారు 4, 5 సవరణలు యిచ్చాము. వీటి విషయంకూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని విశ్వసిస్తూ నేనువిరమిస్తున్నాను.

Sri V. VISWESWARA RAO:—

అధ్యక్షా, ఈ Re-enacting Bill లో ఉదహరించిన కొన్ని చట్టములయొక్క purpose ఇదివరకే నెరవేరింది. కాబట్టి వాటి విషయమై చర్చించడం అన్నది అంత సమం

30th January 1956

Sri V. VISWESWARA RAO :—

జనం కాదని నేను అనుకొంటున్నాను. ఆ బిల్లులు ప్యాసుచేయటం, వాటిక్రింద ఖర్చులవటం అన్నీ అయిపోయినాయి. అయితే ఇంకా కొన్ని చట్టాలనుకూడా ఈ బిల్లులో ఉదహరించాలి. వాటిలో Christian Marriages Validation Act వంటివి కొన్ని సామాన్యమైనవి ఉన్నాయి. వాటిని గురించి మేమెవరముకూడా పెద్ద అభ్యంతరం చెప్పి అవి ప్యాసు కాకుండా ఆటంకి పరచాలని మాకేమీ లేదు. అయితే యిందులో మిత్రులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, యలమందారెడ్డిగారు చెప్పినట్లుగానే కొన్ని ప్రధానమైనటువంటి బిల్లులుకూడా తీసుకుపోవటం జరుగుతుంది. IV schedule లో వున్నటువంటి బిల్లులు చాలా ప్రధానం అయినటువంటివి. ఇందులోనే Inam Tenants Protection Act. Preservation of Private Forests Act, మొదలైనటువంటి చట్టాలున్నాయి.

సినిమా ఆక్టును గురించి మిత్రులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చాలా సేపు వివరించారు. సినిమాహాల్సు వాళ్లు యెంత యిబ్బంది పడేది యెన్ని రూపాలలో బాధలుపడేది వాళ్లు అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చారు. అవి వాటి సంఘాలద్వారాను, వ్యక్తుల ద్వారాను అనేకసార్లు విజ్ఞాపనలు చేయటం జరుగుతూ వచ్చింది. ప్రత్యేకించి డాక్యుమెంటరీల ప్రదర్శన విషయంలో, ఆంధ్రదేశం అంతటా కొంతకాలం పెద్ద సమ్మె జరగటం యే హాలులోను మేము తీసుకోమని చెప్పటం, సుప్రీము కోర్టువరకు వెళ్ళడం, వారి జడ్జిమెంటు రావటం కూడా జరిగింది. ఈనాడు సినిమాలు చాలా నష్టంలో నడుస్తున్నవని, ప్రభుత్వానికి తెలుసు. అటువంటి పరిస్థితులలో యీ డాక్యుమెంటరీలు తప్పక ప్రదర్శించాలని వాటానికి 50 రూపాయలు కట్టాలని రెండువేల అడుగుల నిడివి వరకూ డాక్యుమెంటరీలను ప్రదర్శించాలని నిర్బంధం చెయ్యటం వల్ల ప్రేక్షకులు $2\frac{1}{2}$, లేక 3 గంటలకు బదులు సుమారు $3\frac{1}{2}$ గంటల వరకూ సినిమా హాల్సులో వుండటం జరుగుతోంది. దీనిదృష్ట్యా చూచినప్పటికి యీ డాక్యుమెంటరీను యెక్కువకాలం తీసుకోవటం సరిఅయింది కాదని స్పష్టమౌతుంది. అంతేకాకుండా సినిమాప్రదర్శన శాలల యజమానులు లైసెన్సులు పొందటానికి అనేక యిబ్బందులు పడుతూ వుండటంకూడా జరుగుతోంది. ఒక వుద్యోగస్తుని దగ్గరికే కాదు. అనేకసార్లు అనేకమంది దగ్గరకు వెళ్లవలసి రావడం వల్ల అనేక యిబ్బందులు కలుగుతున్నాయి. ప్రత్యేకించి C. క్లాసు సెంటర్లు అనేచోట్ల అక్కడవుండే పంచాయతీ బోర్డులు లైసెన్సులు యివ్వాలి. జిల్లాకి కలెక్టర్లు లైసెన్సు యివ్వాలి. వీళ్ళంతా కూడా యిచ్చిన తర్వాత Health Department వారు ఆమోదించవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా అనేక వ్యయ ప్రయాసలకు లోను కావలసిన అవసరంవుంది. అటువంటి లోపాలను గూడా సవరించవలసిన అవసరంవుంది. అందుకని మిత్రుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రత్యేకించి యీ చట్టాన్ని వాయిదా వేయమని అవసరమైన సవరణల నన్నింటిని చేర్చి ఒక బిల్లును తెచ్చినట్లయితే దానిని పరిశీలించి ఒకఅరగంటలోనో ఒక గంటలోనో పాసు చేయవచ్చునన్నారు. ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరారు. కాని మంత్రిగారు మాత్రం నేను వ్యక్తిగతంగా assurance యిస్తాను అని చెప్పుతారేగాని మంత్రిమండలి తరఫున యిస్తున్నట్లు యేమాత్రం హామీ యివ్వడంలేదు. అందువల్ల ఈ చట్టంలో చేయవలసిన సవరణలను మంత్రిగారి దృష్టికి చాలాసార్లు తీసుకొని రావడం జరిగింది. సుప్రీంకోర్టులో కూడా దీని విషయంలో

30th January 1956

Sri V. VISWESWARA RAO .—
కొంత చర్చ జరుపబడింది. వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఈ చట్టానికి సవరణలు తీసుకొని రావలసిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

ఇక పోతే preservation of private forests Act వుంది. దీని విషయంలో చాలా గందరగోళాలు మనం చూడటం జరుగుతోంది. ఈ చట్టం గత 1948 లోనో యెప్పుడో తీసుకుని రావడం జరిగింది. అప్పటినుంచి అనేక మంది జమీందారులు ఫారెస్టు లన్నింటిని కొట్టివేయడం జరుగుతోంది. బహుశా యీ చట్టం యిప్పుడు వున్నది నామ మాత్రం. ఈ చట్టం సరిగా అమలు జరగడం లేదు. శ్రీకాకుళంజిల్లాలోని జమీందారీ ప్రాంతాలలో అడవులు నామ మాత్రమయిన అడవులే. అక్కడ పెద్ద పెద్ద చిన్న తుప్ప చెట్లు కూడా లేవు. అనేక జమీందారీ అడవులను జమీందారులు ప్రభుత్వానికి స్వాధీనం చేసేనాటికి పూర్తిగా కొట్టివేయడం జరిగింది. అడవి భూములను alienate చెయ్యడం కూడా జరిగింది. ప్రయివేటు అడవులను కూడా నాశనం చెయ్యటం జరిగింది. ఈ చట్టం 1948లో వచ్చినప్పటినుంచి కూడా ప్రజలు యెంతో ఆందోళన చేస్తున్నారు.

అడవులన్నీ కూడా పోతున్నాయి, వాటిని వెంటనే ఆపండి అని తీర్మానం చేసినప్పటికీ కూడా జమీందారులు వాటిని అనేక మంది యితరులకు పట్టాలుగా యిచ్చినప్పటికీ కూడా వాటి విషయంలో మాత్రం ప్రభుత్వం యేమీ చర్య తీసుకోలేదు. యీ చట్టం మాత్రం వుంది. ఈ చట్టం రూపంలో చర్య తీసుకోవడానికి అవకాశం మాత్రం వుంది. కాని వీటిపై చర్య తీసుకోవాలని ప్రజలు యెన్ని మహజర్లు పంపుకొన్నా, యెన్ని సభల లలో ఆందోళన చేసినా కూడా యేమీ చర్య తీసుకోలేదు. ఈ చట్టంలో కలెక్టరు గారి పర్మిషనుతో అడవులు కొట్టవచ్చునని, కట్టెపుల్లలు తీసుకోవచ్చునని ఉన్నది. జమీందారులు కలెక్టరుయొక్క పర్మిషను పేరుతో ప్రజలకు మాత్రం వంట చెరకు దొరకనీయడం లేదు కాని రాత్రి అయితే కొట్టుకొనిపోవడం, అమ్మి కాష్ చేసుకోవడానికి మాత్రం కావలసినంత వంట చెరకు పోతున్నది. అడవి ప్రాంతాలలో వున్న ప్రజలకు చివరకు వంట చెరకు కూడా దొరకటం లేదు. ఇంటి చుట్టూ దళ్ళు కట్టుకోవడాన్కి కావాల్సినటువంటి వెదురు కలప కూడా దొరకనటు వంటి పరిస్థితులు అడవి ప్రాంతంలో యీ నాడు యేర్పడుతున్నాయి. Customary rights అనే పేరుతో అడవులలోని ఫలసాయాన్ని తీసుకోవచ్చుననే పేరుతో యెండు పుల్లలు యేరుకోవచ్చుననే పేరుతో జమీందారులు తమ మిత్రులకు, తమ ఆప్తులకు తమ బంధు వర్గానికి, అంతే కాకుండా తమ పక్షము వారి పేరుతో అనేక దూర ప్రాంతాల వాళ్ళకి అడవులలోని ఫలసాయాన్ని యివ్వటం జరుగుతున్నది. కానీ ఆ ప్రాంతాలలోని ప్రజలకు యేమాత్రం కూడా సౌకర్యం కలగడం లేదు చివరకు కట్టె కంప కూడా దొరకడం లేదు. అదే విధంగా చూస్తే అనేక ప్రాంతాలలో ప్రత్యేకించి కృష్ణాజిల్లాలో కొన్ని కొన్ని గ్రామాలు తీసుకొని చూచినప్పటికీ కూడా అక్కడ గ్రామాలలో అనాదిసిద్ధంగా రైతులకు యెండు కట్టె యేరుకొనే హక్కు వున్నప్పటికీ కూడా ఆ రైతుల హక్కును జమీందారులు గానీ, పభుత్వం గానీ గుర్తించకుండా అక్కడ వున్నటువంటి జమీందారులు, ప్రయివేటు

30th January 1956

Sri VISWESWARA RAO —

వ్యక్తులు అంతాకూడా కలెక్టరుయొక్క permission తోనో లేకపోతే దావాలో వుండనే యితగ కాగితాలనూ చూపి అడవులనన్నీ పాడుచేయడం జరుగుతోంది. కానీ ఈ చట్టం సక్రమంగా అమలు జరగడం లేదు. దానికి ప్రత్యేకించి కొన్ని సవరణలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈనాము రైతుల రక్షణ చట్టం గురించి కొంత మనవి చేస్తాను.

(At this stage Mr Speaker resumed the chair)

Mr. SPEKER :--It will be more appropriate if the Member speaks on this subject when the particular Act is put to vote. I will put every one of them to the House.

Sri P. SUNDARAYYA .— At what stage are you going to put them?

Mr SPEAKER —We will take Bill after Bill. We will request the other Ministers also to reply if necessary. It won't be appropriate to discuss on all the bills now.

The House will now rise for lunch and meet again at 2-30 P. M.

AFTER LUNCH

[2—30 P. M]

Sri V. VISWESWARA RAO :--

అధ్యక్షా, ఈ బిల్లులో ఈనాము Act ఒకటి ఉన్నది. దీనిని గురించి రైతాంగము అంతా చాలా ఆందోళనచేస్తూ వచ్చారు. President Act రైతుల కోరిక ఈడేర్చడము లేదని, దాంట్లో కొన్ని ఇబ్బందులు రావడము కోర్టులకు వెళ్ళడము దానివల్ల పూర్వము వున్న పరిస్థితులలో ఏ మాత్రం మార్పు చెందలేదని ఆందోళనచేస్తూ వచ్చారు. దాని ఫలితంగా మనము సమగ్రమైన ఒక ఈనాము చట్టము తీసుకు వచ్చి శాసన సభలో ప్రవేశ పెట్టడం, దానిని Select Committe కు refer చేయడము జరిగింది. సెలక్టు కమిటీవారు 20 వ తేదీనాటికి ముందే మరల అసెంబ్లీకి దీనిని ఇవ్వాలని మనము గత శాసన సభలో తీర్మానం చేశాము. ఆ విధంగా ఇవ్వకుండా ఇంకా వాయిదాలు వేయడము జరుగుతోంది. ఇప్పుడు మంత్రి గారు ఫిబ్రవరి 27 వ తేది నాటికికూడా రాకపోవచ్చునని చెప్పారు. జాప్యం చేయాలని చేస్తున్నారో, లేక ఎందువల్ల యింత ఆలస్యము చేస్తున్నారో నాకు మాత్రము అర్థము కావడము లేదు. మనం శాసన సభలో 20 వ తేదీకి ఇవ్వాలని చేసిన తీర్మానాన్ని కూడా నేలదన్ని, వారంతట వారే వాయిదా వేసుకొని దానిని పొడిగించుకోవడం జరిగింది. ఈ పరిస్థితులలో ఈ బిల్లు తీసుకురావడము సరియైనది కాదని, ఎట్లాగైనా సరే ఆ ఈనాము చట్టాన్ని సమగ్రమైన చట్టముగా తీసుకురావడానికి వెంటనే చర్య తీసుకోవలసిన అవసరము ఉన్నదని చెప్పుతున్నాను. ఈనాడు ఏదో ఒక

30th January 1956

Sri V. VISWESWARA RAO :—

చట్టము ఉన్నదికదా, దీనిని జాప్యము చేసినా [illegible] అనే ఉద్దేశ్యంతో కాలయాపన చేయడంలో ప్రమాదము ఉన్నదని రైతాంగానికి [illegible] [illegible] ఏర్పడుతాయి. కొంతమంది మిత్రులు retrospective effect అందులో ఉన్నదని [illegible] ఆలస్యంగా వచ్చిన నష్టము ఏమిటని నన్ను ప్రశ్నించవచ్చును. Rent కు సంబంధించినంత వరకు retrospective effect అందులో ఏమీ లేదు. అందువల్లనే [illegible] ఈనాము దారులు ఈ రోజున వారికి ఉన్నటువంటి అనుభవాన్ని [illegible] 'rent' విషయంలో సత్వరమైన చర్యలు తీసుకొని [illegible] పూనుకొంటున్నారు. అందువల్ల ఇటువంటి చట్టాలు తాత్కాలిక చట్టాలు అనే పేరుతో తీసుకురావడము సరియైనది కాదని, సమగ్రమైన శాసనాలను తీసుకురావడానికి మంత్రివర్గము పూనుకోవాలని చెబుతున్నాను. ఈ శాసనాలు తాత్కాలికంగా ఉంటాయనే రూపంలో దానివల్ల ఫలితము తక్కువ అని చెబుతూ ఎలాగైనా దీనిని సెలక్టు కమిటీకి పంపాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri R. V. V. KRISHNAM RAJU BAHADUR:—

అధ్యక్షా, ప్రస్తుతము మంత్రిగారు తీసుకువచ్చిన బిల్లు విషయములో, నా కంటే ముందుగా మాట్లాడిన సభ్యులు కొంత ఆక్షేపణ పూర్వకంగా ప్రస్తావించారు. కాని ప్రస్తుతము ఈ బిల్లు సభా వేదికపై వచ్చిందంటే ఇదివరకు ఈ బిల్లులన్నీ కూడా ఒక Act గా వచ్చి వాటి కాల నిర్ణయము అయిపోవడమువల్ల తిరిగి సరిపోలనా నిర్వహించుటకు కొంత కాలము పాటు పొడిగించడం కోసము ఈ బిల్లు వచ్చిందేతప్ప, అంతకంటే నూతనంగా మార్పు చేయాలనే ఉద్దేశ్యముతో కాదని మనము తెలుసుకోవాలి.

Private forests protection మీదకూడా మాట్లాడారు. అంటే జమీందారీ రద్దు చట్టము పెట్టినప్పుడు ముందుగానే ఆ జమీందారులేకాకుండా, చిన్న జమీందారులు కూడా 100 ఎకరాల మించి private forest అయినాసరే, దానికి ఏమైనా కొన్ని అవరోధాలు వచ్చి ఆభూఖామందులో, ఆ జమీందారులో దానికి కొంత చేటుపు చేస్తారనే ఉద్దేశ్యముతోనే ఆనాడు గవర్నమెంటువారు దాని యొక్క protection కోసము ఈ బిల్లు పెట్టారేగాని, అది జమీందారుల సౌకర్యము కోసముగాని, 'జమీందారీలలో ఉండే అడవులను వారు వశము చేసుకోవడము కోసము కాదని మాత్రము మనము గుర్తించుకోవాలని మనవి చేస్తున్నాను. అట్టి పరిస్థితులలో ప్రస్తుతము ఉన్న బిల్లునుకూడ పొడిగించడమువల్ల ఎలాంటి అరాచక చర్యలు జరుగకుండా జమీందారులే కాకుండా, 100 ఎకరాలకు మించి ఉన్న ప్రతి ఆసామీ యొక్క private forest protection కోసం ఈ బిల్లు తీసుకు వచ్చిన విషయము మాత్రమేనని హెచ్చరిక చేస్తున్నాను.

ఈనాము విషయములో కూడ కొంత కాల వ్యవధి కావాలని పెట్టారు అంటే, దీని వల్ల చాల విపరీత పరిస్థితులు వస్తాయని, ఇంకా ఏదో మందు రైతాంగాన్ని వెళ్ళగొడుతారు అనే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నారు. అదిచాలాశోచనీయమైనవిషయము. ఈబిల్లు వల్ల రైతులకు protection ఇవ్వాలని, వాళ్ళను తప్పించకుండా ఉండాలని ఉద్దేశ్యంతోనే

—

30th January 1956]

Sri R. V. V. KRISHNAM RAJU BAHADUR.—

పెట్టారు. అందుకే ఇప్పటివరకు ప్రభుత్వం వారు ఉండేటటువంటి కోర్టు వ్యవహారాలలో కూడా protection ఇస్తూ ఈబిల్లు తీసుకొనివచ్చారు. రైతుల యొక్క ఆర్థిక దుస్థితిని తొలగించి వాళ్ళను స్థిరపడేటట్టు చేయడానికి ప్రాధాన్యతను గవర్నమెంటు చేసిన విషయము మరచి పోవద్దని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ సమావేశంలో మనము ఒక బిల్లు చర్చిస్తున్నాము. ఆబిల్లును మనము ఏరూపంలో ఏస్థాయిలో తీసుకురావాలనే విషయము గురించి సాకల్యంగా చర్చించి ఇక్కడ రైతులకే కాకుండా, ఇనాందార్లకు కాకుండా ఉభయులకు కూడా అన్యోన్యంగా, సమగ్రంగా ఆర్థిక స్థితి చక్కబెడుతూ, రాష్ట్రంలో ఉండే అన్ని శక్తులకు సమాన స్థాయి పెట్టుదామని ఉద్దేశ్యంతో, రాష్ట్రానికి అవసరము కాబట్టి, దీనిని సాకల్యంగా చర్చించడం కోసము 1954 సంవత్సరములో ప్రవేశపెట్టబడిన రైతు protection ను పొడిగించడము కొరకు ఈ బిల్లును పెట్టడం జరుగుతున్నదంటే దీనిని ఏదో బూటకంగా చేయాలనే ఉద్దేశ్యము కాదని నా సోదర సభ్యులకు ఇందుద్వారా మనవి చేస్తున్నాను.

ప్రస్తుతము సమావేశంలో మన ముందు ఉన్న బిల్లు విషయములో ఎక్కువ చర్చించకుండా దానిని యథాతథంగా చేయడము అంటే administrative facility కోసం ఈ బిల్లును తీసుకు వచ్చి చర్చించమన్నారే కాని, నూతనంగా మాత్రంఈబిల్లు తీసుకొనిరాలేదు ఈ బిల్లును సమగ్రంగా యథాతథంగా, కాలయాపన లేకుండా ఇది administrative facility కోసము వచ్చిన బిల్లు అని తెలుసుకొని, దానిని pass చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri K. V. RAMANAIAH.—

అధ్యక్షా, ఈ బిల్లులన్నీ కూడా ఒక బిల్లులో పెట్టినారు. ఇది Law ప్రకారము చెల్లకూడని విషయము కాదు. ఇది వరకు మనకు, స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, Constitution Act pass అయిన తరువాత, మన Republic స్థాపించబడిన తరువాత అదివరకు ఉన్న చట్టాలన్నీ కూడా re-enact చేస్తూ కేంద్రంలోకూడా ఒక చట్టాన్ని పెట్టి revalidate చేశారు. ఇవన్నీకూడా కలిపి ఒక చట్టములో తీసుకురావడము అనేది విరుద్ధము కాదు.

రెండవ విషయము ఇప్పుడు ఉన్న సోదరులు కొంత మంది ఇది వరకు Inams amendment బిల్లు అనే దానిని సెలక్టు కమిటీకి పంపించారు. అది 20 వ తేదీ నాటికే report పంపుతామన్నారు. దీనిని ఎక్కువ విలంబన చేసి అమలులోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యములో ఈబిల్లును పెట్టారని నిందారోపణ చేయడము అనేది సమంజసంగా లేదు. మన శాసన సభ్యులనే కొంత మందిని సెలక్టు కమిటీగా వేసి వారిని ఈబిల్లును చర్చించ మన్నారు, వారు ఆలోచిస్తున్నారు.

జమీందారీ రద్దుచట్టము కంటే ఈనాము రద్దు చట్టమనేది చాల కష్టతరమైనటు వంటిదిన్నీ law points ఎక్కువగా ఉన్నటువంటిదిన్నీ అయి ఉన్నది. కనుక దీన్ని

Sri K. V RAMANIAH —

గురించి చర్చచేసేటప్పుడు, చాలా సమగ్రంగా ఆలోచించి చేయవలసి [illegible] చేసినట్లైతే రేపు మరల కోర్టుకు వెళ్లి నట్లైతే, దీనిలో ఉన్న [illegible] ultra wires అని vested interests తీసి వేయడానికి అధికారము లేదని [illegible]. అయితే, మన సోదరులు కొంత మంది చెప్పినట్లు కొంత [illegible] ఈ Act లో ఇదివరకు ఉన్న సిద్ధాంతమేమి మార్చడం లేదు. 195[illegible] లో President's Act [illegible] ప్పుడు ఏ రైతు లైతే భూమి యొక్క స్వాధీనము కలిగి యున్నారో, [illegible] తొలగించడానికి వీలు లేదు. ఇది వరకే ఒక చట్టము pass చేయబడి యున్నది. [illegible] తొలగించ డానికి హక్కు లేదు. ఆ హక్కులను స్థిరపరచడానికి, Protection [illegible] president's Act ఇది వరకే ఉన్నది కాబట్టి రైతులకు ఏమి నష్టము లేదు. [illegible] ముఖ్యంగా కొన్ని విషయాలు ఎక్కువగా ఉన్నాయి. [illegible] 1948 [illegible] ఉండవలెనా లేదా, లేక పోతే President's Act [illegible] ఉండవలెనా, ఈ రైతులను తీసివేసి ఆ రైతులను స్వాధీనం చేయాలెనా, [illegible] జాగ్రత్తగా ఆలోచించవలసి యున్నది. మనకు [illegible] time [illegible] ఆ time లోపల ఎందుకు రాలేదు అంటే, [illegible] విషయం కాదు. మరల కోర్టుకు వెళ్లినప్పుడు, దీన్ని గురించి ultra wires [illegible] తీర్పులు రాకుండా, అప్పుడు మరల మనం amendments [illegible], ఇప్పుడే మనము చాలా జాగ్రత్తగా పరిశీలించి చేస్తే బాగుంటుంది. దీనికి [illegible] మాట నిజమే ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు ఇది మార్చిలోపల రావచ్చు [illegible]. Budget session లో మార్చి నెల అంతా Budget కే సరిపోయినట్లైతే, [illegible] time లేక పోవచ్చు. April కు కూడ వెళ్ళవచ్చు, ఆ కారణం చేత [illegible] vacuum create కాకుండా అదివరకు ఉన్న చట్టాలను మరల పునరుద్ధరణ చేస్తూ [illegible] ఏవిధమైన నిందారోపణ చేయవలసిన పనిలేదు. అందుచేత ఈ బిల్లును [illegible] ఒప్పుకోవడం వల్ల ప్రమాద మేమిలేదు. ఇందులో కొత్త పరిస్థితులను ఏమి కల్పించడం లేదు. ఉన్న పరిస్థితులను బలపరుస్తుందేగాని, ఉన్నవారి హక్కులను తీసివేసి కొత్త [illegible] హక్కులు కలుగ జేయడంగాని, ఇది వరకు ఉన్న హక్కులకు భిన్నంగా ఏమి చేయడంగాని లేదు. కాబట్టి మన మంతా దీనిని ఒప్పుకో వలసి యుంటుంది. వారు మాట్లాడినదంతా ఈ బిల్లు సంగతే మాట్లాడారు. మిగతా విషయాలలో ఇప్పుడు సినిమా [illegible] licence కావాలంటే Electricity Department, Health Department కి లెక్కగా ఈ విధంగా 4, 5, Departments కు అది సంబంధించి ఉంటుంది. ఈ అందరి దగ్గరకు వెళ్ళేందుకు వారికి చాలా కాలవిలంబన అవుతుంది. కాబట్టి ఈ అన్ని అధికారాలు ఒకరికే ఇచ్చినట్లైతే సినిమా సంస్థలలో ఉండే వాళ్ళందరికి సౌకర్యము కలుగ జేసినట్లు అవుతుంది గనుక అది బాగానే ఉన్నది. కాని వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లుగా ఈ అధికారము అనేది కలెక్టరునుంచి directగా గవర్నమెంటుకు పెట్టుకోనడమనేది అంత సమంజసంగా లేదు అని నాకు కూడ కనపడుతున్నది. దీనికి కారణము చెప్పలేను. మంత్రులు, (గవర్నమెంటు) ఒక policy ని lay out చేస్తారు. ఆ policy ప్రకారం కలెక్టరుకు అమలు జరుప మంటారు. Policy లో ఏమైనా లోట్లు ఉంటే, అవి సరిపుచ్చడానికి గవర్నమెంటు, అధికారము, చేతిలో పెట్టుకొన్నట్లయితే, అదివారు చెప్పినట్లుగా కాక పోయినా ఇంకొక విధంగా తీర్మానం చేయడానికి సావకాశం ఉంటుందేమో అనే అనుమానం వారికి ఉండేది. కారణము సహేతుకముగనే

30th January 1956]

Sri K. V. RAMANIAH —

ఉన్నది గాని సహేతుకముగా లేదు అని చెప్పడానికి వీలులేదు కనుక right of appeal, Board of Revenue కు ఇచ్చినట్లైతే, అది permanent గా ఉండేది గనుక వాళ్లు Statutory Rules అవన్నీ మారుస్తారు. అంతగా అయితే, గవర్నమెంటుకు దానిపైన revision పెట్టుకోవచ్చు. Appellate authority గవర్నమెంటుకు ఇవ్వక Board of Revenue కు ఇచ్చి revision powers గవర్నమెంటుకు ఇచ్చినట్లైతే బాగుంటుంది. సాధారణంగా అన్ని విషయాలలో అదే విధంగా ఉంటుంది. కాబట్టి దీంట్లో కూడా అదే విధానాన్ని అనుసరించితే బాగుంటుందనే నా ఉద్దేశము తెలియపరుస్తూ, మిగతా విషయాలు అన్ని ఆమోదించినట్లైతే ఏమి ప్రమాదము లేదని, ఉన్న హక్కులు ఏమి పోవడం లేదని, క్రొత్తవారికి ఏమి హక్కులు కల్పించడం లేదని, నేను చెప్పినట్లు right of appeal, Board of Revenue కు ఇచ్చి, revision powers గవర్నమెంటుకు పెట్టేటటువంటి సవరణతో దీనిని మనమందరము pass చేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—

అధ్యక్షా, ఈనాడు వచ్చినటువంటి proclamation ఫలితంగా ఈ బిల్లు తీసుకు రావడం జరిగింది. ఇది సహజంగా ordinary course జరిగింది అంటున్నారు. దానికి నేను అంగీకరిస్తాను. కాని దాని తరువాత amendments తీసుకొనివచ్చినప్పుడు ఉన్నటువంటి పరిస్థితులను అర్థంచేసుకొని ఇది ఇట్లా చేస్తే బాగుంటుందేమోనని వాళ్ళు ఇచ్చారు. అక్కడే మేము ఆలోచించ వలసి యున్నది. ఇప్పుడు పరిస్థితులు ఇట్లా ఉన్నాయి. దీనిని extend చేయడం బాగా ఉన్నదని అన్నారు. అందువల్ల ఇప్పుడు ఈ Tenancy Bill extend చేస్తామని అనడంలో ఎవరికి కూడ అభిప్రాయ భేదాలు ఏమిలేవు కాని extend చేసే ఆబిల్లు ఇంకా ఎక్కువ వివరాలతో extend చేస్తే బాగుంటుందేమో. ఇప్పుడు శ్రీ గపుణయ్య నాయుడు గారు కొన్ని సలహాలు చెప్పారు. అట్లాగే అనేక బిల్లుల మీద అనేక సలహాలు ఉన్నాయి. అవన్నీ ఈ floor of the House మీద పెట్టి చేయటమంటే కష్టంగా ఉంటుంది. అందువల్ల ఒకేసారి 10, 15 మంది Select Committee గా కూర్చొని సరియైన మార్పులు తీసుకొని వచ్చినట్లైతే బాగుంటుంది. అందువల్ల దానిని Select Committee కి పంపించ వలసింది అనేది నేను బలపరుస్తున్నాను. అసలు దీంట్లో ఉన్న ఒక్కొక్క బిల్లును గురించి చెప్పదలుచుకున్నాను. ఆ తరువాత ఒక్కొక్క దాని మీద బిల్లు వస్తుంది, వచ్చినప్పుడు మాట్లాడ వచ్చు అనే అభిప్రాయము ఉన్నది. కాని ఒక్కొక్క బిల్లు మీద మనము మాట్లాడేది లేదు. ఇప్పుడు schedule ఉన్నదని కోండి. దీనిమీద comprehensive discussion ఉండదు. clauses మీద discussion ఉన్న మాదిరిగా ఉంటుంది. మొత్తంగా బిల్లు మీద discussion చేయడానికి వీలు ఉన్నదా అనే అనుమానము కలుగుతున్నది.

Mr. SPEAKER.—I have already clarified the position. The schedule is a term used for convenience We shall take clause by clause.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:

అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే, ఇప్పుడు fourth schedule ఉన్నదను కోండి. ఈ fourth schedule లో ముప్పైరెండు Acts ఉన్నాయి. [illegible] వరుసగా తీసుకొంటూ పోతాము ఈ ముప్పై Acts మీద [illegible] మాట్లాడడా నికి వీలులేదు. లేకపోతే ఒక్కొక్క Act మీద మాట్లాడేటప్పుడు [illegible] అన్ని క్లాజులమీద మాట్లాడుతూ అంటే, మాట్లాడుతూ [illegible] general discussion తీసుకొని, ముందు clause [illegible] time పడుతుంది.

Mr. SPEAKER.—We shall take clause by clause.

Sri VAVILALA GOPALAKRISHNAYYA. -

అందువల్ల, ఉన్న bills అన్నింటిమీద general discussion [illegible] వంటి సమయము ఇది ఒక్కటే అవుతుంది, అందువల్ల అన్నిటిమీద general [illegible] అభి ప్రాయము తెలుపదలచుకొన్నాను.

Mr SPEAKER.—Preamble first clause [illegible], discuss చేయవచ్చు.

Sri VAVILALA GOPALAKRISNAYYA: --

అప్పుడుకూడ Preamble మీద disscussion [illegible] అన్నిటిమీద జరుగదు. So, this is the only time when we can discuss generally. ఇప్పుడు scheduleలో ఉన్నటువంటి 11 బిల్లులమీద general discussion [illegible] తరువాత చేయడానికి వీలులేదు అనే అభిప్రాయముతో [illegible] అంగీకరిస్తాను కొంటాను. ఉదాహరణకు ఈ first schedule [illegible] దానిమీద మాట్లాడడానికి వీలులేదు. ఇకపోతే Societies Registration Amendment Actలో, అధికారములేకుండా పెండ్లిచేసిన ఆయనమీద ఏమైన చర్యలను [illegible] లేదా అంటే తెలియక చేసినా నేరం అంటున్నాను. తెలియక చేసినా, నేరము నేరమే అవుతుంది, కనుక చేసిన నేరానికి శిక్ష [illegible] పతులకు ఉండకుండా నేరము చేసిన ఆయన శిక్ష మాత్రము అనుభవించవలసి యుంటుంది. చేసిన నేరానికి ఫలము అనుభవించకుండాపోతే, ప్రతివారు అవిధంగా చేయ డానికి అవకాశము ఏర్పడుతుంది. లేని అధికారాన్ని వినియోగించడం దుర్వినియోగమే అవుతుంది. ఉదాహరణకు మా వూరిలో ఒక అతనుపోయి Recruitment Officer అని అనేకమందిని recruit చేశాడు. వారికి ఉద్యోగాలు ఇచ్చాడు. తరువాత అతడు బయట పడ్డాడు. ఇతడు తీసుకొని వచ్చిన కాగితము తప్పు అని తెలిసింది. నమ్మక ద్రోహంమీద case పెట్టారు. దానిపైన విచారణచేసి రెండు సంవత్సరాలకు శిక్షవేశారు. అందువల్ల తనకు లేనటువంటి అధికారాన్ని ఉపయోగించు

30th January 1956]

Sri VAVILALA GOPALAKRISHNAYYA —

కాంటే prosecute చేయవలసియుంటుంది. కనుక దీనిమీదకూడ ఎందుకు prosecute చేయలేదు అని నా point. ఒకవేళ ఆయనచెప్పిన explanation తోటి వదలిపెడితే రేపు ప్రమాదం వస్తుంది. అందువల్ల ఎటువంటివారైన తమకు లేనటువంటి అధికారాన్ని పురస్కరించుకొని చేస్తే అతనికి శిక్ష విధించవలసియుంటుందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే, మరొక విషయము వున్నది. ఆంధ్ర సినిమాలను గురించి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చాలా వివరముగా చెప్పారు. గుంటూరులో Hari Hara Mahal వారు హైకోర్టులో ఒక writ దాఖలు చేశారు. అది యిప్పుడు ఏ స్థితిలో వున్నదో నాకు తెలియదు. ఎక్కువగా lengthy గా వుండే సినిమాలలో డాక్యుమెంటరీలు వాడడమా లేదా, అవి compulsory క్రిందకు వస్తాయా లేదా, డబ్బు యిస్తున్నదా లేదా, ఇది directive క్రిందకు వస్తుందా, లేకపోతే compulsion క్రిందకు వస్తాయా అనే, ప్రశ్న వున్నది. Directive, compulsion అనేవి రెండూ ఆచరణలోకి వచ్చేసరికి, ఇవి రెండూ ఒకటిగానే వుంటున్నవి. ఈవిధంగా వుండడము న్యాయము కాదు. డాక్యుమెంటరీలుగా తయారుచేసి తీసుకొనినట్టి films అన్నిగూడా వాడవలసిందే అని చెప్పేవాళ్ళలో నేను కూడా ఒకణ్ణి. కాని ఒక విషయము మాత్రం వున్నది. అసలు directive అనేదివుంటే, అది వుపయోగించండి. లేకపోతే directive క్రిందకువస్తే, అది ఒక shelter అని చెప్పడం న్యాయముకాదని అంటున్నాను. ఈ Cenematographic Act చాలారోజుల క్రింద తయారైంది. దీన్ని పునర్విచారణ చేయవలసివున్నది. శ్రీ సంజీవయ్యగారు "అవసరమైతే లెజిస్లేచరుకు రాకుండా బడ్జెటు తరవాత సవరణ చేస్తామని" అన్నారు. అక్కడే అసలు వచ్చిన సమస్యల్లా. వారు "అవసరమైతే" అని అంటున్నారు. మేము "అవసరము" అని అంటున్నాము. అవసరమని వారు అనుకున్నారో లేదో చెప్పితే, అప్పుడు దానిబాధగూడ తీరిపోయినట్లే. మేము మాత్రం అవసరమనే అంటున్నాము. ఇది ప్రధాన సమస్య కాబట్టి దాన్నిగురించి పునర్విచారణ చేయాలని అంటాను.

తరువాత మూడవ షెడ్యూలులో Societies Registration Act అనేది నమోదు చేయబడి యున్నది. Societies Registration Act క్రింద జరగవలసిన కార్యక్రమము అంతా Joint Registrar క్రిందకు మార్చుమని అంటున్నారు. అయితే దీని విషయములో ఒకటి చెప్పవలసియున్నది. Societies Registration Act కు కొన్ని చోట్లలో దీనికి కొద్దిగా సంబంధము వున్నదని చెబుతున్నాను. ఈ Registration ఫీజు క్రింద అన్నిచోట్లలోను 60 రూపాయలు చెల్లించనక్కరలేదు. కొన్నిచోట్ల exempt చేయటానికి వీలువున్నది. ఆ పవరు Registrar కైనా యివ్వండి, లేకపోతే Joint Registrar కైనా యివ్వండి. అట్లాయిస్తే పరిస్థితి బాగా వుంటుంది. ఎందుచేతనంటే, కొన్నిచోట్ల గ్రంథాలయాలువున్నవి. అవి యీ 60 రూపాయలు ఫీజుకూడా కట్టుకోలేకుండా వుంటున్నప్పుడు వీటికి special గా exemption యివ్వాలని అంటాను. ఆ గ్రంథాలయాలు rigister చేస్తేగాని, ప్రభుత్వము వాటికి డబ్బు యివ్వరు కాబట్టి ఫీజు కట్టలేని గ్రంథాలయాలకైన exemption యివ్వమని కోరవలసివచ్చింది. కనుక ఈ Exemption కోసము దరఖాస్తు Registrar వద్ద యివ్వవలెనో, కాక గవర్నమెంటుకు పెట్టుకో

[30th January 1956.

Sri VAVILALA GOPALAKRISHNAYYA –

వలెనో, దీనికి clarification కావలసివున్నది. [illegible] యిస్తున్నారు గనుక, నేను యీ exemption [illegible]. దీనికి మంత్రి గారు జవాబు చెబుతారని ఆశిస్తున్నాను.

తరువాత Motor Vehicles Taxation Act [illegible] చాలా అన్యాయమునే అంటాను. ఈ విషయము [illegible] డానే ఆర్డినెన్సు తెచ్చారు. అంతకు [illegible] లో Motor Vehicles Taxation Bill వచ్చినప్పుడు, "Tax on Passengers Vehicles" [illegible] వంటి Bill వచ్చినప్పుడు, అందులో [illegible] "passengers" [illegible]. ఈ tax, passengers మీద వేయుటకేమిని [illegible] వచ్చినప్పుడు [illegible]యించారు. "Passengers" [illegible] తరువాత, యీ tax, goods vehicles మీద [illegible]. చివరికి యిది major issue అయింది. Passengers మీద tax [illegible] కాదని నిర్ణయించారు. అంతేకాదు [illegible] ఏదో తిరుగుళ్ళు పెట్టుకొని యింకొక బిల్లు [illegible]. ఈ బిల్లులో Select Commitee లో చర్చకు వచ్చినప్పుడు passengers and goods vehicles అని మార్పుచేసి, వేరేబిల్లు తెచ్చినప్పుడు [illegible] తీసుకొని రావడానికి వీలులేదు. Constitution [illegible] వస్తుంది అని, దాన్ని విడిచిపెట్టి, వేరే కొత్త బిల్లు [illegible] introduce [illegible] ఆవిధంగా introduce చేసినందుకు [illegible] tax [illegible] మారుకున్నారు అని ఖచ్చితముగా తేలిపోయింది. [illegible] ఏదైతే వుండకూడదు అని బిల్లు తెచ్చి [illegible] amendment అవసరమని అని High Court Judgment [illegible] ముతో, బిల్లు తీసుకొని వస్తే, అప్పుడు [illegible] జరపటానికే హైకోర్టు ఉద్దేశించింది. అందులో ఏదైతే [illegible], ఏ [illegible] అయితేఖచ్చితముగా చెప్పిందో, ఏదైతే Select Commitee లో [illegible], ఏదైతే ప్రభుత్వము ఆచరించిందో, దాన్నే [illegible] అనుకొని, దానిమీద యింకొక దారి తొక్కడానున్న ఉద్దేశ్యముతో, ఒక Ordinance ప్యాసు చేయడము జరిగింది. ఆ Ordinance నే బిల్లు రూపములో [illegible] పంపడం, తరువాత రాష్ట్రపతిద్వారా [illegible] జరిగింది. ఇది సహజమైనది కాదు. న్యాయమైంది కాదు. అందులో దీని విషయములో amendment పెట్టి చర్చించటానికి అవకాశము వున్న చోట చర్చకు [illegible] అవసరము వుంటుందని సూచన చేశాను.

ఇకపోతే entertainment tax విషయమువున్నది. ఈ tax విషయములోకూడా మనముచర్చచేయబోయే సమయానికి దానిని అవతలకు నెట్టిపారవేశారు. అందువల్ల దాన్ని గురించియేమంత ఎక్కువగా చెప్పవలసిన అవసరములేదు.

30th January 1956]

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—

Tenants and Ryots Protection Act వున్నది. ఇది చాలా ప్రధానమైనది. ఈయాక్టు ఎట్లా వున్నదంటే, ఎప్పటికి కప్పుడు దానికి ప్రాణము పోయడము తప్పితే యాక్టును అమలు జరిపిన చోట్లు ఎక్కడను నాకు కనపడలేదు. మనము మద్రాసు ఎసెంబ్లీలో వుండగా దీనికి మూడుసార్లు కాలపరిమితి extend చేశాము. ఇక్కడికి వచ్చిన తరువాత ఒక పర్యాయము extend చేశాము మరల extension ను తెచ్చారు. ఈ విధంగా extension తెచ్చిన యాక్టు Statute లో వున్న యాక్టులలో లిస్టు ఉన్నప్పుడు దాన్ని ఉపయోగించటానికి వీలు, ఎప్పుడు వుపయోగించకపోతే యిది ఆ list లో ఎందుకు వుండాలి. లెక్కకు యిన్ని వున్నవి అనేమాటతప్ప దీనియొక్క వుపయోగము యేమిటి? న్యాయముగా మొదట యిన్ని అమలు జరుపవలసిన అవసరము వున్నది. ఈ రోజున భూస్వామ్య విధానములో మార్పు తీసుకొని వస్తామని ప్రభుత్వము వారు ఒక కమిటీని వేశారు. అది శ్రీ సుబ్బారావు గారి కమిటీ. ఆకమిటీ చర్చచేసింది. ఆకమిటీ రిపోర్టు వున్నది. దాని ప్రకారము మేము land Reforms తీసుకొ వస్తామని అంటున్నారు. అవితీసుకొని వచ్చేలోగా, మనకు భూములు ఎన్ని వస్తాయో తెలియదు. అందులో ceiling of minimum and maximum holdings. విషయము వస్తుంది, అప్పుడు మన చేతులలో పొలములు వుంటే యిబ్బంది వస్తుందని అందరికి పంచి పెట్టేవిధానము ఎట్లాగని భూస్వాములు tenants చేతులలోనుంచి పొలములన్నీ తీసుకొని ఖాళీ చేయించి, తమయొక్క బిడ్డలకో, బంధువులకో, యింకా యితర బంధువులకో యిచ్చివేసి, రేపు ప్రొద్దున Land Reforms bill వచ్చేటప్పటికి protect చేయదగ్గ tenants లేని పరిస్థితులలో ఈ బిల్లును తీసుకొని వచ్చే అవకాశాలు కనబడుతున్నవి. దానికి గాను నిజంగా యీ బిల్లును ఉపయోగించటానికి అవకాశము వస్తుందేమోననుకుంటే, నేను చూచినంతవరకు ఒక్క కేసుఅయినాసరే tenant portect చేసినట్లు కనబడదు అదే నేను సంజీవయ్యగారితో మనవి చేస్తున్నాను. అసలు ఈ యాక్టు క్రింద యింతవరకు ఎన్ని కేసులలో tenants ను portect చేశారో, యీ యాక్టు ఎంతవరకును ఉపయోగించిందో చెప్పాలని అడుగుతున్నాను. నేనుచెప్పేది యీ యాక్టువద్దని కాదు ఈ యాక్టు వుండవలసిందే. దాన్ని tenants ను మాత్రం protect చేయటానికిఉపయోగపరిచండి. అది ఆవిధంగా ఉపయోగపరచినప్పుడే యాక్టు అవుతుంది కాని లేకపోతే అది deadlaw యే అవుతుంది. దాన్ని ప్రభుత్వమే dead law చేస్తున్నదన్న మాట. ఈవిధంగా చేయడము చాలా అన్యాయము అంటున్నాను. ఇప్పుడు కొన్ని యాక్టులు వున్నవి. అవి deadlaws గా నేడున్నవి. ఎందుకంటే ప్రజలకుయిష్టములేనప్పుడు, ప్రజల జీవితానికి సంబంధము లేనప్పుడు, అవివాళ్ళ నెత్తిమీద వేసి వున్నప్పుడు, అవి dead laws కాక ఏమి అవుతాయి అనినేను అంటున్నాను. కాని యిది ప్రజలకు సంబంధిన యాక్టు కాబట్టి దాని కోసము ప్రతివారు ఎంతో ఆతురతతో ఎదురు చూస్తున్నారు. Tenants "మాకు రక్షణ వున్నదా" అని ఎదురు చూస్తున్నారు. దానికి ఒక రక్షణవున్నది. కానిదాన్ని ఉపయోగపరచడము మనేదిమాత్రము ఎక్కడ మాకు కనపడటము లేదు. అందువల్ల నేను మనవి చేసేది యేమిటంటే, ఈ యాక్టును ఎంతవరకు ఉపయోగించి వున్నారో చెప్పవలసినట్లైతే, తప్పకుండా దీన్ని బలపరుస్తాను. దీనికి సంజాయిషి చెప్పవలసిందిగా మంత్రిగారినికోరుతున్నాను.

[30th January 1956

Sri VAVILALA GOPALAKRISHNAYYA. -

తరువాత preservation of forests [illegible].

Mr. SPEAKER: If I remember right, this Bill is to protect the tenants in inam villages, and not the tenants in general, i. e Government ziroyati ryots.

Sri VAVILALA GOPALAKRISHNAYYA. -

అదిసరే, అనుకోండి. [illegible]

Mr SPEAKER: No, it is not an Act to protect ziroyati tenant.

Sri VAVILALA GOPALAKRISHNAYYA. -

అదే, నేను చెప్పేది. Inam tenants అయినా, [illegible] Inam tenants మాత్రము మా ఏరియాలో చాలమంది వున్నారు. [illegible] protect చేసేదానికి ఆధారము మాత్రము కనబడదు. [illegible] కోర్టులో కూడా తెలియదు. అటువంటి కేసులు చాలా వున్నవి. [illegible] వల్ల ఎంతమందికి protection దొరికింది? Protection యివ్వని బిల్లు వుంటే [illegible] మేమి? కాబట్టి ఎంతమందికి protection యిచ్చాముని [illegible]. దీని వల్ల ఎంతమంది రైతుకుటుంబాలకు protection యివ్వబడిందో [illegible].

తరువాత Andhra Reservation of Private Forests Act [illegible] దుతాను. దీనిలో అన్ని వున్నవి, కాని ఒక్క సంగతి మాత్రము లేదు. [illegible] కాలో మిర్జాపూరు జమీందారి వున్నది. అక్కడ కొంత forest area వున్నది. Forest అంతా కొట్టివేసి అమ్ముకొంటున్నారు. [illegible] forest అంతా కొట్టివేయడమువల్ల, అక్కడ forest యే మాత్రము లేకుండా పోయింది. నేను నిన్ననే యీవిషయము చెప్పాను. అధికారుల యొక్క [illegible] లన్ని కొట్టివేయడమో, లేకపోతే తగల బెట్టుటయో జరుగుతున్నది. [illegible] బిల్లులో Char coal essential article క్రింద control పెట్టి [illegible]. [illegible] దీనికిబిల్లే అక్కర లేదు. ఈబిల్లు ముందు అమలుపెట్టితే సరిపోతుందిగదా! [illegible] ఎందుకు? Amendment పెట్టటానికి కూడా నాకేమి అభ్యంతరము లేదు. కాని ప్రభుత్వమే amendment తెస్తే, అది తేలికగా కూడా ప్యాసు అయిపోవటానికి అవకాశము వుంటుంది.

ఇకపోతే ఆంధ్ర యీనాము సెటిల్మెంట్ ప్రొటెక్షను యాక్టు విషయము వున్నది. ఇది యిదివరకు చాలా controversial గా వున్నది అందరు దీనికి ఒప్పుకున్నారు. దీని వల్ల ఏర్పడబోతున్న inam protection కు సంబంధించిన బిల్లు వస్తున్నది గనుక తొందర లేదని అనుకోవచ్చు, కాని యిది ఎంత త్వరగా వస్తే, అంత మంచిదని నాఅభిప్రాయము. ఇది ఎంత మటుకు ఉపయోగపడుతున్నదంటే, inam గా declare కాకుండా వుండి,

రైతువారీకి కానుండా వున్న వాటిల్లో మాత్రమే యిది వుపయోగ పడుతుంది. కాని యీ యాక్టులను కోర్టులకు తీసుకొని వెళ్లినట్లయితే వారికి కొన్ని బుజువులు వుండి నప్పటికినీ, ఎక్కడైన అనుమానాలు వుంటే దీన్ని అమలు పరచడము లేదు. ఉదాహరణకు కోర్టులలో వున్న కొన్ని కేసులకు సంబంధించిన గ్రామాల పేర్లుకూడా యివ్వగలను. కాని యీ విషయము సబ్-జుడీస్‌గా వున్నది కనుక యిప్పుడు నేను ఆ గ్రామాల పేర్లు చెప్పగలవాడను కాను. కాని కొన్ని కోర్టులకు తీసుకొని వెళ్లినప్పుడు యీ యాక్టు దీనికి సంబంధించదు. తరువాత వస్తే చూస్తామని త్రోసివేయడము జరుగుచున్నది. అటువంటి వాటికి ప్రొటెక్షన్ లేని కారణమున యీ బిల్లు కొంచెము లూజ్‌గా వున్నదని కొందరు అన్నారు. పి. యస్. పి. వారుకూడా విమర్శించుతూ ఆందోళన చేశారు. దీని విషయము చాలా ఆలోచించవలసియున్నది. దీనికి ఒక సమగ్రమైన బిల్లు యిప్పుడు వస్తున్నది. కనుక యింకా రెండు సంవత్సరాల దాకా వుంచవలదనుకున్నారు. కాబట్టి ఆ బిల్లు వచ్చే దాకా యీ బిల్లును అమలులో వుంచాలని నా అభిప్రాయము. ఇదికూడ కాకపోతే వచ్చే బిల్లు రాదు, యీబిల్లు వుండదు. అప్పుడు రెండూ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. దానివల్ల టెనెంటు నష్టపడుతాడు, కాని టెనెంటుకు కావలసిన ప్రొటెక్షను మాత్రము రావడము లేదని నా మనవి. అందువల్ల టెనెంట్సుకు కావలసిన ప్రొటెక్షను యిచ్చేటట్లుగా దీని క్రింద ఎన్ని కేసులలో ప్రొటెక్షను యిచ్చారో ప్రభుత్వము లెక్క చూపినట్లయితే యీ బిల్లుయొక్క ఉపయోగము ఎంతవరకు వుంటుందో చెప్పటానికి వీలు అవుతుంది. అందువల్ల యివిఅన్ని సెలక్టు కమిటీలో సావకాశముగ చర్చించటానికి అవకాశము వుంటుంది. కనుక దానిని సెలక్టు కమిటీకి పంపవలెనన్న ఉద్దేశముతో నేను దీనిని బలపరుస్తున్నాను.

Sri P. NARASIMHAPPA RAO:—

అధ్యక్షా, ఇప్పుడు 11 బిల్లులు ఒకేసారికి దొంతులు దొంతులుగా తెచ్చిపెట్టారు. దీనికి ఇంత ఉపద్రవం ఎందుకు వచ్చిందో కారణం తెలియదు, అర్థం కావడంలేదు. నాలుగురోజులు ముందుగా బిల్లు పుస్తకాలు యిచ్చి చదవడానికి, అవగాహన చేసుకోడానికి అవకాశం లేకుండాచేశారు. ఆఫీసరు వద్ద సాయంత్రం సంతకాలు పెట్టడానికి కాగితాలు పెట్టినట్లు వుంది. పదకొండు బిల్లులు తీసుకొని వచ్చి మాముందు పెట్టారు. మార్పు ఏమీ లేదనుకోండి ప్రమాదము లేనట్లయితే ఎందుకు తీసుకువచ్చారు? సమయము ఎందుకు యివ్వలేదు? ఈనాడు బిల్లు చర్చించబోతున్నారు, ఆర్డినెన్సు ఏదో ఒకటి పెట్టి ఎందుకు పొడిగించాలి? రైతులకు ప్రొటెక్షన్ ఇస్తామనే చెబుతున్నారు. అయితే, ఇప్పుడు రైతుకు దిక్కులేదు, బుగతకు దిక్కులేదు. ఇద్దరు కోర్టుకు వెళ్లుతున్నారు. ఆశతో చూస్తున్నారు, ఎవరికో ఒకరికి కాదని చెప్పండి, ఖచ్చితమైన బిల్లు పెట్టండి. భూస్వాములకు ఏమీ లేదు, పైకి పోండి అని చెప్పవచ్చును. జమీందారులను ఏవిధముగా పొమ్మన్నారో ఆ దేవిధముగ చచ్చిపోయిన వాడికి మందు పెట్టినట్లు. రైతులను యిబ్బంది పెట్టడం ఎందులకు? మంత్రి గారికి అధికారం వున్నది. ఔననిగాని, కాదనిగాని, చెప్పవచ్చును.

సినిమాలబిల్లు పెట్టినది సబబే, హెల్తు శాఖవారు లగాయితు, పంచాయితీబోర్డు, జిల్లాబోర్డులగాయితు, గుమాస్తా లగాయితు రెవిన్యూ బోర్డువారివారి వరకు అందరూ తనిఖీచేయ్యాలి, ఆఖరుకు ఫైర్ ఆఫీసరు సర్టిఫికేట్ కావాలన్నారు. అన్ని అయితేగానీ లైసన్సు యివ్వరు. టాక్సు మాత్రము వసూలు చేస్తున్నారు. ఇంతమంది ఆఫీసర్లమీదు ఎందుకు పెట్టారు? కలెక్టరుకు అధికారాలను యివ్వండి. మంచి, చెడ్డ చూస్తాడు. ఒం

నమః నుండి సిద్ధన్నమః వరకూ పూర్తి కావలెను ఈ అధికారం గవర్నమెంటు వద్ద పెట్టుకొనడమే సబబు, దానిని గురించి నేను సపోర్టు చేస్తున్నాను.

ఒక సేల్సుటాక్సు వుంది. ఎంతసేపు మీదివారే కన్పిస్తున్నారు. కమీషనరు, డిప్యూటీ కమీషనరు కన్పిస్తారు సి. టి. ఒ. లకిన్న తక్కువవారిని కనిపెట్టరు. మన లోనే వున్నదిలోటు. మనవారిని మనం చక్కబెట్టుకున్ననాడే టాక్సు ఎక్కువ వస్తుంది. గ్రామాలకు వెళ్లి దొంగసరకును పట్టుకొనేటట్లు చేయాలి. లారీలమీద దొంగ సరుకు రవాణాను పట్టుకోవలెను. దొంగబిల్లులు వ్రాస్తున్న వారిని పట్టుకోవాలి. దానికి కొంత మంది ఆఫీసరులను వేయాలి. రాబడి పూర్తిగా తగ్గిపోతున్నది. కాన్వెరెన్సులకు వెళ్లి నప్పుడు కేసులు, దొంగమార్కెటులు పట్టుకుంటే ప్రమోషనులు ఇస్తామని చెప్పాలి. పట్టాభిరామారావుగారి టైములో చాలా టాక్సు తగ్గిపోయింది. ఉద్యోగస్థులను వేసి గవర్నమెంటు రాబడి ఎక్కువ చేయాలి. బ్లాకు మార్కెటు ఎక్కువ కాకుండా చూడ వలెను.

ఈ విధముగా ఇన్ని బిల్లులు పెట్టడం బాగా వుండెదని చెబుతూ విరమించు చున్నాను.

Sri B. SANKARAIAH:—

అధ్యక్షా, ఇప్పుడు మొత్తముగా బిల్లులు తీసుకువచ్చినారు. సవరణలు తీసుకొని వచ్చేటప్పుడుగాని, ప్రెసిడెంటు చట్టాలను అసెంబ్లీ చట్టములక్రిందకు మార్చాలని కోరే టప్పుడుగాని చాలా జాగ్రతతో చేయవలసి ఉన్నది.

అందులో ఫారెస్టు చట్టము లన్ని ఫారెస్టులకు వర్తింపజేసే సవరణను తీసుకొని రాలేదు, నాల్గవ షెడ్యూలులో మద్రాసు రైతువారీ టెనెంట్సు ప్రొటెక్షను ఆక్టు అరపేజే ఉన్నది. ఇది ఎందుకు ఎవరికోసము పెట్టినారో చదివినా తెలియలేదు. దాని అసలు ఆక్టు ఏమిటో తెలియదు దాని అవసరం ఏమిటోకూడా తెలియదు. సభ్యులకు ముందుగా చెప్పలేదు. ఈ బిల్లు 4 వ షెడ్యూలులో ఈ బిల్లు తెచ్చుటకు గల అవసర పరిస్థితులు తెలుపబడినాయి. 1947 లో సిస్తులను తగ్గించారు. తరువాత గవర్నమెంటు ఆర్డినెన్సులోగాని, ప్రెశిడెంటు ఆక్టులోగాని ఈ తగ్గింపు ప్రకారం తీసుకుంటామని చెప్పలేదు. చుట్టు ప్రక్కల ఉన్న ఫెయిర్ రెంట్‌ను బట్టి కారణాలు డిఫైన్ చెయ్యా వలెనని అన్నారు. 1947 రెంట్ రిడక్షన్ ఆక్టులో రెంటు విషయమై డిఫైన్ చేయ బడి ఉన్నది. అట్లా డిఫైన్ చేసినప్పుడు ఇదివరకు ప్రభుత్వం ఎస్టేటుల ప్రక్కన వున్న రెంటును నిర్ణయించారు. అటువంటి రెంట్ పెట్టినందువల్ల ఇప్పుడు అందరూ కోర్టుకు ఎక్కినారు. ఈ సంవత్సరం పంటలు వచ్చినవి. ఈ నాముల బిల్లు 1947 లోనే తెస్తాము అన్నారు. పోయిన అసెంబ్లీలో అట్లా చెప్పారు. సెలక్టు కమిటీని వేశారు. జనవరి నెల 20 వ తేదీకి సెలక్టు కమిటీ రిపోర్టు రావలెను. అన్నారు అది ఇంతవరకూ పూర్తి కాలేదు. అదివరకు ప్రభుత్వం నిర్ణయించిన రేటు• వసూలు చేయ్యాలనే సవరణ అయినా తీసుకురాలేదు. ఇది ప్రత్యేకముగా చేస్తే బాగుండేది. ఈ సంవత్సరం కోర్టు లకు వెళ్లడానికి వీలులేకుండా చిన్న సవరణతో సరిపోయేది. రైతులకు ఉపయోగించని బిల్లు తీసుకురావడంలో అర్థం లేదు.

ఫారెస్టులు కాపాడడానికి అనేకమైన అవకాశాలు కల్పించుటకు కొన్ని చిన్న సవరణలు ఉన్నవి. వాటిని అంగీకరించడానికి వీలులేదు. ఈ బిల్లులోనే వాటినన్నింటినీ తీసుకురావడం న్యాయంకాదు. కనీసము రక్షణ యిచ్చేందుకు బిల్లును తీసుకురావలెనని కోరుతూ విరమించుచున్నాను.

30th January 1956]

SRI S. VEMAYYA :—

